VISALAANDHRA Phone No. 5301 ఉదయం ★★ Regd No. H. 203

విశాలాంధ్ర

విశాలాంధ్ర
చందా వివరాలు
దినపత్రిక 12 పైసలు, ఆదివారం సంచిక 15 పైసలు

	ఏజంటుద్వారా		పోస్టుద్వారా
సంవత్సరానికి	రు. 44–00	....	రు 58–00
6 నెలలకు	22–00	....	29–00
3 నెలలకు	11–25	....	14–50
నెలకు	3–75	....	5–00

సంపుటి 20 సంచిక 27 | విజయవాడ 5-5-1970 మంగళవారం | 6 పేజీలు 12 పై.

Al Road. Hyderabad-A P
ANDHRA PRADESH HYDERABAD
2013209

"లూపిక"

న్యూఢిల్లీ, మే 4.
కేరళలో 'లూపి' దరించిన ఒక స్త్రీకి ఆడశిశువు పుట్టిందనీ, ఆ శిశువుకు 'లూపిక' అని నామకరణం చేశారని నేడు లోక్‌సభలో వి. విశ్వనాథ్. ఎ. నర్సయ్య శ్రీధరన్ వెల్లడి చేశారు.

ఇండో-చైనాలో అమెరికా చర్యలపట్ల భారతప్రభుత్వం ఆందోళన

సైనికచర్యలు సమస్యను పరిష్కరించజాలవని లోక్‌సభలో విదేశాంగమంత్రి శ్రీ దినేష్‌సింగ్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, మే 4

ఉత్తర వియత్నాం భూభాగంపైన అమెరికా బాంబులు వేయడాన్ని పునరుద్ధరించడం, పరిస్థితిని మరింతగా విషమింపజేసే చర్య అని విదేశీ వ్యవహారాల మంత్రి శ్రీ దినేష్‌సింగ్ నేటి లోక్‌సభలో ఒక సావధాన తీర్మానానికి సమాధానమిస్తూ అన్నారు.

అమెరికా సైనిక తోడ్పాటుతో కాంబోడియాలోకి దక్షిణ వియత్నాం ప్రభుత్వ దళాలు ప్రవేశించడం, ప్రసంగ ప్రవాహి ప్రాయాన్ని అనుసరించి 1968 లో విరిసివేసిన అమెరికా బాంబుదాడులను ఉత్తర వియత్నాంపైన పునరుద్ధరించడం వలన త్వరితమైన శాంతియుత పరిష్కారానికి దారి తీయదని ఆయన తెలిపారు.

ఇండోచైనా సమస్యలకు సైనిక పరిష్కారంలేదు. సంప్రదింపుల ద్వారా రాజకీయ పరిష్కారం మాత్రమే సాధ్యం అని శ్రీ దినేష్‌సింగ్ ప్రకటించారు.

కాంబోడియాలో అమెరికా జోక్యంపైన ప్రపంచంలోని అనేక దేశాలు వెలిబుచ్చిన ఆందోళనతో భారతీయ గొంతుకను మేళవిస్తూ, కాంబోడియాలో పరిస్థితి మరింతగా విషమిస్తూండడాన్ని కళ్ళారా చూస్తూండటం దాని ప్రభావకరమైనదీ ఆందోళనపూరితమైనదీ అని ఆయన అన్నారు.

పర్యవసానం విస్తరింపజేయడం, కాంబోడియా భూభాగంలోకి విదేశీ సైన్యాలు చొచ్చుకొనుటవలన యివ్వటికే క్లిష్టంగా నున్న పరిస్థితిని తీవ్రతరం మాత్రమే చేస్తుందని ఆయన తెలిపారు.

విదేశీ జోక్యం వలన పరిస్థితి మరింత గందరగోళంగా మాత్రమే తయారవుతుందని, శాంతియుత పరిష్కారం మరింత క్లిష్టతతో కూడుకుంటుందిఅంటూ, భవిష్యత్తులో విదేశీ జోక్యం లేకుండా జాగ్రత్తలు అవసరమైతే విదేశాల జోక్యాన్ని నిలుపుదల చేయడం కాంబోడియాలో అవసరమై వున్నది అని ఆయన తెలిపారు. విదేశీ ప్రయోజనాలకు కాంబోడియా పోంటరంగం కావడాన్ని అనుమతించ కూడదు అని ఆయన స్పష్టీకరించారు.

తక్షణమే వైషమ్యాలకు స్వస్తి చెప్పాలని అన్ని వర్గాలకు విజ్ఞప్తి చేస్తూ 1962 జెనీవాసభ ఎదిరో తీర్మానించిన సమస్యలన్నీ చర్చలు జరపడం ద్వారా శాంతియుత పరిష్కారం కనుగొనవచ్చునని తెలిపారు.

రాజకీయ పరిష్కారానికి దారి తీసేటట్లుగా కాంబోడియా, లావోస్, ఉత్తర, దక్షిణ వియత్నాంల నుంచి అన్ని విదేశీ శక్తులను ఉపసంహరించాలని, యుద్ధ విరమణకు సాధ్యమైన త్వరగా ఏర్పాటు గావించాలని, అలా జరిగిన పక్షంలో ఇండోచైనా దేశాల స్వాతంత్ర్యం, సార్వభౌమాధికారాలు, సమగ్రత, అలీనతలు పరిరక్షింపబడతాయని ఆయన అన్నారు.

అమెరికా సైన్యాలు తోడ్పాటుతో కాంబోడియాలోకి దక్షిణ వియత్నాం ప్రభుత్వ సైనికదళాలు ప్రవేశించడంపై శ్రీయూనుడు యస్. యం. బెర్జీ (కమ్యూ) ఎ. కె. గోపాలన్ (మార్క్సిస్టు), ఆనన్నారావు జోషి (జనసంఘం), యస్. యస్. ద్వివేది (ఎ. యస్. పి.), త్రిదిబ్ చౌదరి (ఆర్. యస్. పి.) తీసుకవచ్చిన సావధాన తీర్మానంపై చర్చలో అమెరికా జోక్యం చేసుకుంటూ పై విధంగా అన్నారు.

అన్యాయం జరిగిందనే కారణంగానే మాత్రమే కాక, తీవ్ర పరిణామాలతో అసియాకు, మొత్తం ప్రపంచానికే యుద్ధ విస్తరణ జరిగే అవకాశాల కారణంగా ఆ పరిణామం పట్ల భారత్ తీవ్ర విచారాన్ని వ్యక్తం చేస్తున్నదని ఆమె అన్నారు.

ఇండోచైనాపై ప్రపంచ ప్రజాభిప్రాయం పరిణంగా తీసుకొన్న చర్యలకు తాజా పరిణామాల వలన నష్టం కలిగిందని ఆమె తెలిపారు.

భారతదేశం తీవ్రతరమైన భావన ఉపయోగించడంతో మాత్రాన, భారతదేశం భావాలు గట్టిగా లేవని అర్థంకాదు. తీవ్రమైన పదజాలం వలన పరిష్కారం సాధ్యం కాదనే భావంతో తీవ్ర పదజాలాన్ని వినియోగించలేదని ఆమె చెప్పారు.

విదేశీ సైనికదళాలు ఉపసంహరించుకోడానికి, మొత్తం సమస్యను పోరాట రంగం నుంచి శాంతియుత సంప్రతింపుల వైపు మళ్ళించేటానికి భారత్ ప్రయత్నాలు మానుకోలేదని ప్రధాని స్పష్టీకరించారు.

మధ్యలో శ్రీ యం. యల్‌సోంధీ (జనసంఘం) ప్రధానికి అడ్డు తగులుతూ జెట్లాస్లావేకియాలో సోవియట్ సైన్యాలు ప్రవేశించినపుడు భారత ప్రభుత్వం యేమి చేసిందని ప్రశ్నించారు.

సోవియట్ చర్యను విమర్శిస్తూ ప్రకటించిన మొదటి వ్యక్తి కానేనని ఆమె వెంటనే సమాధానమిచ్చారు.

కాంబోడియాలో ప్రస్తుత పరిస్థితి చాలా తీవ్రంగానున్నది. ఆ పర్యవసానం సంభవించిన వారు, ఆ సమస్యను పోరాటరంగం నుంచి సంప్రదింపుల వేదికకు తీసుకవెళ్ళారనే ఆశాభావాన్ని ఆమె వ్యక్తం చేశారు.



జపాన్‌లోని ఎక్స్‌పో 70 లో భారత ప్రదర్శనశాల. ప్రతిరోజు 50 నుండి 60 వేల మంది ప్రేక్షకులు ఈ శాలను దర్శిస్తున్నారు.

కాంబే సింధుశాఖ సముద్ర తీరప్రాంతాల్లో డ్రిల్లింగ్

సోవియట్ యంత్రాల్లో ఏలాంటి లోపం లేదు

లోక్‌సభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, మే 4

కాంబేసింధుశాఖలో సముద్రతీర ప్రాంతాలలో, డ్రిల్లింగులో సోవియట్ సాంకేతిక సహకారాన్ని నేటి లోక్‌సభలో ప్రభుత్వం నేడు గట్టిగా సమర్థించింది.

అనుభవంలేని సోవియట్ నిపుణుల పరిహ ప్రాతిపదికపై లోప భూయిష్టమైన యంత్రాంగాన్ని అమర్చినందువలన అక్కడి కార్యక్రమం తిరోగమించిందని కొంతమంది ప్రతిపక్ష సభ్యులు చేసిన ఆరోపణలను ప్రభుత్వం ఖండించింది.

జనసంఘం సభ్యులు శ్రీ కన్వర్‌లాల్ గుప్తా, మరి ముగ్గురు సభ్యులు స్వల్పకాలవధి ప్రశ్నకు పెట్రోలియం, రసాయనాలశాఖ మంత్రి శ్రీ డి. ఆర్. చావన్ సమాధానమిస్తూ లోప భూయిష్ట యంత్రాంగం వలన గాంబే డ్రిల్లింగులో జాప్యం వలన కార్యక్రమం వెనుకకు పోయిందని చెప్పారు.

డ్రిల్లింగు కార్యక్రమంలో ప్రభుత్వరంగానికి విదేశాలు చేసేందుకు జరిగిన ప్రయత్నాల వలన కార్యక్రమం వెనుకకుగురైనట్టిందని కాంగ్రెసు సభ్యులు శ్రీ సీతారాం సరిచేసిన ఆరోపణను మంత్రి తిరస్కరించారు.

నేటిలో జాప్యం పరిణంగా రు 5 కోట్లు నష్టం వచ్చిందని ప్రతిపక్ష కాంగ్రెసుసభ్యుడు చేసిన ఆరోపణను కూడ ఆయన తిరస్కరించారు.

1969-70 సం॥రు, 120 లక్షలు 1970 71 సం॥రు. 145 లక్షలు మాత్రమే ఆ కార్యక్రమానికి ఖర్చుపెట్టవలసివస్తుంది నేటి జాప్యం వలన ఎంత నష్టం వచ్చిందీ ఇప్పుడు తాను చెప్పలేనని మంత్రి అన్నారు.

సముద్రతీర ప్రాంతాలలో డ్రిల్లింగ్ కార్యక్రమాలను నూనె, సహజవాయువు కమిషన్ నిర్వహిస్తున్నది సోవియట్ సాంకేతిక తోడ్పాటును మాత్రమే అందిస్తున్నది. అందువలన యంత్రాల ఎంపికలో సోవియట్ నిపుణులనుంచి గ్యారంటీని పొందే సమస్యలేదని ఆయన తెలిపారు.

ప్రస్తుతం, డ్రిల్లింగు కార్యక్రమంలో ఎదురైన ఇబ్బందిని తగుగొనడానికి భారతీయుల్యాంం ప్రయత్నించింది. సముపార్జించిన అనుభవంతోభవిష్యత్తులోఅలాంటి ఇబ్బందులను తొలగించే స్థితిలో వారుంటారని ఆయన తెలిపారు.

కాంబేసింధుశాఖలో ప్రస్తుతం జరుగు

(మిగతా 2 పేజీలో)

మైసూరు ఉపఎన్నికలో కాంగ్రెసు గెలుపు

బెంగళూరు, మే 4

మైసూరు శాసనసభకు శివాజీనగర్‌నుండి జరిగిన ఉపఎన్నికలో కాంగ్రెసు తన సీటును తిరిగి గెల్చుకున్నది

కాంగ్రెసు అభ్యర్థి అయిన శ్రీహమీద్‌షా తన సమీప అభ్యర్థి అయిన శ్రీ ముక్తియార్ అహమ్మద్‌పై నాలుగు వేల ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. శ్రీ అహమ్మద్‌ను డి యం కె. బలపరచింది.

అధికార పక్షమైన సిండికేట్ అభ్యర్థికి కేవలం 2737 ఓట్లు లభించటం విశేషం.

పోలైన ఓట్లు	16981
చెల్లని ఓట్లు	420
హమీద్‌షా (కాంగ్రెస్)	8115
ముక్తియార్ అహ్మద్	8977
వజీర్ అహ్మద్ (సిండికేట్)	2778
శివరామ్ (ఇండిపెండెంట్)	1078
భాస్కరన్ (")	437
డి. పాల్ (")	133
అహ్మద్ (")	30

భారత్ ఉత్సవాలకు భగత్ హాజరు

న్యూయార్క్ (జపాన్) మే 4

జపాన్‌లో జరుగుతున్న ప్రపంచ ఎక్స్‌పో.70 ప్రదర్శనలో నేడు 'భారతీయ జాతీయ దినం' ఉత్సవ సందర్భంగా మనోజ్ఞమైన కార్యక్రమాలు, జానపద నృత్యాలు ఏర్పాటు చేయబడ్డాయి. భారత విదేశీ వ్యాపార శాఖ మంత్రి శ్రీ బలిరాంభగత్ ఉత్సవాలకు హాజరయ్యారు. జపాన్ లో వారంరోజుల అధికారయాత్ర నిమిత్తం శ్రీ భగత్ గత శనివారం టోక్యోకువచ్చారు. జపాన్ వ్యాపార, పరిశ్రమల మంత్రి కేమి మియాజావా, విదేశాంగమంత్రి కేమి ఆయిచిలను ఆయన కలుసుకుంటారు.

భారత నౌక 'త్రిశూల్' సౌహార్ద పర్యటనకుగాను వచ్చి, కోబే రేవులో వుంది

ఆ నౌకలోని నౌకాదళం బ్యాండ్‌తో నేటి భారత జాతీయదినం ఉత్సవాలు ఎక్స్‌పోలో ప్రారంభమైనాయి.

ఆ తరువాత షెహనాయి వాద్యవిపుణుడు ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ బృందంచే సంగీతకచేరి జరిగింది

బెల్లెరినా సంయుక్తపాణిగా హిందూబృందంచే కూచిపుడి నృత్య ప్రదర్శన, ఆ తరువాత 20 మంది భారత శ్రీ పుష్పక కళాకారులు పాల్గొన్న జానపద బృంద నృత్య సంగీత ప్రదర్శనలు జరిగాయి.

ప్రదర్శనశాల విశేషాలు

ఎక్స్‌పోలో పాల్గొంటున్న అన్ని దేశాలు ఒక్కొక్కరోజున తమ తమ జాతీయ దినాలు జరుపుకుంటున్నాయి. జపాన్‌లో దేశమంతటా మే మొదటి వారాన్ని 'జపాన్ స్వర్ణవారోత్సవ

(మిగతా 5 వ పేజీలో)

ఉష్ణోగ్రత

విజయవాడ, మే. 4

విజయవాడలో ఈ రోజు మధ్యాహ్నం 3-30 గంటలకు రికార్డయిన అత్యధిక ఉష్ణోగ్రత 105.8° ఫారన్ హీట్ వుంది.

మాలవీయా కమిటీ సిఫార్సుల అమలు

న్యూఢిల్లీ మే 4

లఘు పరిశ్రమలకు సంబంధించి మాలవీయా కమిటీ చేసిన సిఫార్సులలో అత్యధిక భాగాన్ని ప్రభుత్వం ఆమోదించింది

ఈ సిఫార్సులు అమలులోనున్నాయి

ఈ విషయాన్ని పారిశ్రామికాభివృద్ధి డిప్యూటీమంత్రి బ్రహ్మానంద్ యీ రోజు రాజ్యసభలో చెప్పారు.

కమిటీ మిగతా సిఫార్సులపై ప్రభుత్వం త్వరలో ఒక నిర్ణయం తీసుకొంటుందని అన్నారు.

అంతకు ముందు సభ్యులు ప్రసంగిస్తూ యీ సిఫార్సుల అమలులో జాప్యం జరుగుతున్నదని అన్నారు.

ఆర్. టి. సి. సమ్మె కాలం వేతనాలు

ఛైర్మన్‌తో శ్రీ గౌడ్ చర్చలు

హైదరాబాద్, మే 4

ఆర్. టి. సి ఉద్యోగుల సమ్మె సందర్భంగా 11 రోజులకు వేతనాలు ఇచ్చే విషయమై చర్చించేందుకు (ఎ పి ఎస్. ఆర్. టి సి. ఉద్యోగుల యూనియన్ అధ్యక్షులు డాక్టర్ రాజ్ బహదూర్ గౌడ్ నాయకత్వాన ఒకప్రతినిధివర్గం సి. ఎస్. ఆర్.టి.సి. అధ్యక్షులు శ్రీ ఎస్. ఎ. అయ్యంగార్‌ను కలుసుకున్నది.

11 రోజుల సమ్మె కాలాన్ని సెలవులుగా సర్దుబాటుచేసి వేతనాలు ఇవ్వడానికి కార్పొరేషన్ అంగీకరించిందని శ్రీ అయ్యంగార్ తెలిపారు. ఈ విషయమై వివరాలు ఇంకా రూపొందిస్తున్నారు.

మందుల ఉత్పత్తిదార్లకు త్రిగుణసేన్ హెచ్చరిక

న్యూఢిల్లీ, మే 4

తగ్గించిన మందుల ధరలను ప్రకటించిన విధంగా అమలుపరచని పక్షంలో మందుల పరిశ్రమను ప్రభుత్వం స్వాధీనం చేసుకొనగల్గదని పెట్రోలియం, రసాయనాలశాఖ మంత్రి శ్రీ త్రిగుణసేన్ నేడు రాజ్యసభలో చెప్పారు. కంట్రోలు ఆర్డరును యీ వారంలోగా ప్రభుత్వం జారీచేయగలదన్నారు.

ప్రజాహితం మందులకు కొరత ఏర్పడితే, విదేశాల నుండి ఆ మందులను దిగుమతిచేసుకొని ప్రజలకందజేయుటకు ప్రభుత్వం వెనుకాడదని శ్రీ సేన్ హామీ యిచ్చారు.

"మందుల ధరలను తగ్గించే విషయమై ప్రభుత్వానికి, మందుల ఉత్పత్తి దారులకు ఒక ఒడంబడిక జరిగింది. యీ ఒడంబడిక

(మిగతా 2 వ పేజీలో)

ప్రతిపక్షనాయకులకు టెలిగ్రామ్

తెలంగాణా నాయకులచే

హైదరాబాద్ మే 4

"తెలంగాణా ప్రాంత ప్రజల ప్రాణాలను రాష్ట్రప్రభుత్వ పోలీసు రాజ్యాన్నుండి ప్రజాస్వామ్యనిరసీంచడానికి" కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని తెలంగాణా యునైటెడ్ ఫ్రంట్ నాయకులు శ్రీ యస్. రామప్పదొరెడి తె రామప్పదొరెడి నేడు డిమాండ్ చేశారు.

పార్లమెంటులోని ప్రతిపక్ష నాయకులకు, రాజ్యసభలోని టి యు యస్. ప్రతినిధి వి వి రాజాకు ఒక టెలిగ్రామ్ పంపిస్తూ యీ డిమాండ్ చేశారు తెలంగాణాసమస్యను పరిష్కారం కనుగొనేందుకు కేంద్రం తగు చర్యలు తీసుకుంటుందని ఆశించి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ పలహా మీదట తెలంగాణా ప్రజలు ఆందోళనను విరమించారనీ అయితే యీ ఆశ నమ్మి అయిందనీ అందువల్ల తెలంగాణా ప్రజలు తిరిగి శాంతియుత ఆందోళన ప్రారంభించాలనీ అన్నారు

వాతావరణం

మద్రాసు, మే 4

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం విశాఖపట్నానికి తూర్పు ఆగ్నేయంగా 820 కిలోమీటర్ల దూరంలో వున్నది

దీనివల్ల కోస్తాతీరాలలో భారీవర్షాలు లేక పోయినప్పటికీ ఈదురుగాలులు వీచే అవకాశం గలదని మద్రాసు వాతావరణ పరిశోధన కేంద్రం తెలియజేస్తున్నది.

ప్రధాని విచారం

న్యూఢిల్లీ మే 4

కాంబోడియాలో ఘటనం మధ్యపు నల్లప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేటి లోక్‌సభలో తన తీవ్ర విచారాన్ని వ్యక్తంచేశారు.

ప్రత్యేక తెలంగాణా ఉద్యమం వైఫల్యం

చెన్నారెడ్డి నివేదం

హైదరాబాద్, మే 4

ప్రత్యేకతెలంగాణా రాష్ట్రంకొరకు ప్రజాసమితి చేసిన చివరిది, నిర్ణయాత్మకమైన ఉద్యమం దాదాపు వైఫల్యం చెందినదని ప్రజాసమితి అధ్యక్షుడు శ్రీ యం. చెన్నారెడ్డి నేడిక్కడ అంగీకరించారు.

జైలునుండి విడుదలయిన పిదప పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఒక విలేకరి అడిగిన ప్రశ్నకు జవాబుగా ఆయన పై విషయాన్ని చెప్పారు. నిర్వహణలోని లుంపులు, పోలీసుల దమననీతి, వ్యక్తిగత విషయాల వలన ఉద్యమం విఫలమయినదని ఆయన సమర్థించుకున్నారు.

పోలీసుల దమననీతిని గూర్చి ఆయన తీవ్రంగా ఆరోపించారు.

మే 10 నుండి తెలంగాణా జిల్లాలో 6 నేరేలే విరాహారదీక్ష కేంద్రాలు పట్టణంలో ప్రజాస్వామికుల సత్యాగ్రహం ప్రారంభించి బయలుదేరుతుందని ఆయన చెప్పారు

తమను నిర్బంధ జైలులో వుంచారని శ్రీ టి. నాగిరెడ్డి నాయకత్వాన కొందరు రైతులు ఎక్కారు జైలులో వుంచారన్నారు. ఇది చివరతతో గూడిన చర్యఅని అన్నారు.

జంట నగరాలలో నిషేధాజ్ఞలు

హైదరాబాద్, మే 4

హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనగరాలలో అనుమతి లేకుండా జంట నగరాల పోలీసు కమిషనర్ నిషేధించారు.

ఈ నిషేధపు ఉత్తర్వులు నిన్నటినుంచి మే 9వ తేదీవరకు అమలులో వుంటాయి.

హితేంద్రదేశాయ్ మెజారిటీని రుజువు చేసుకోవాలి

అహమ్మదాబాద్, మే 4

శాసనసభను వెంటనే సమావేశపరచి తన మెజారిటీని రుజువు పరచుకోవలసిందని అధికారం లోగల సిండికేట్ పార్టీ నాయకుడు శ్రీ హితేంద్ర దేశాయ్, గుజరాత్ శాసనసభ యావత్తు ప్రతిపక్షం నేడు డిమాండ్ చేసింది.

శాసనసభ ప్రతిపక్ష నాయకులందరూ ఒక సంయుక్త ప్రకటనను చేస్తూ శాసనసభను వెంటనే సమావేశపరచి అధికార పార్టీ తమ మెజారిటీని రుజువు పరచుకొని ప్రజలకు జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు.

ప్రతిపక్షంవారి సవాలును ఎదుర్కొనుటకు ప్రభుత్వానికి ధైర్యంలేదని వారు అన్నారు.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ జైదేవ్‌సిన్హాజీ నివాసంవద్ద ప్రతిపక్ష నాయకులందరూ యీ రోజు దాదాపు రెండు గంటలపాటు చర్చలు జరిపారు.

శాసనసభను వెంటవెంటనే సమావేశపరచాలని స్పీకర్‌ను తాము కోరగలమని శ్రీ జైదేవ్‌సిన్హాజీ చెప్పారు.

ట్రాక్టర్లలో స్వయం సమృద్ధి

పంచవర్ష ప్రణాళిక ప్రారంభానికి సాధించగలమని మంత్రి వివరణ

న్యూఢిల్లీ, మే 4

ఐదవ పంచవర్ష ప్రణాళిక ప్రారంభానికి (1974-75) భారత దేశం ట్రాక్టర్ల విషయంలో స్వయం సమృద్ధిని సాధించగలదని పారిశ్రామికాభివృద్ధి మంత్రి ఫకృద్దీన్ ఆలీ అహమ్మద్ నేడు రాజ్యసభలో చెప్పారు.

కె. పి. యూనస్ (ఎన్నికైన సభ్యుడు) అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ పై విధంగా చెప్పారు.

సింజార్ (సింజార్) లిమిటెడ్, యం. టి. లోని మిగుడు ఉత్పత్తి శక్తిని దుర్గాపూర్ మైనింగ్, అల్లైడ్ మేషినరీ కార్పొరేషన్ లిమిటెడ్ మిగుడు ఉత్పత్తి శక్తిని వినియోగించి సంవత్సరానికి 20 హెచ్. పి. గల 12000 ట్రాక్టర్లను తయారు చేయడానికి ప్రభుత్వం యిటీవలనే ఒక పథకాన్ని ఆమోదించిందని చెప్పారు.

తక్షణ ప్రణాళిక వివరపరకు 90000 ట్రాక్టర్లు, 80000 మరనాగళ్ళు, 381710 వ్యవసాయ పనిముట్లు పాలీథీన్ అవసరం అవుతాయనీ ఆయన చెప్పారు.

నాలుగు కాళ్ళ కోడిపిల్ల

హైదరాబాద్, మే 4

నల్గొండ జిల్లా రామన్నపేట కోళ్ళ పారంలో ఏప్రిల్ 30 న నాలుగు కాళ్ళు, నాలుగు రెక్కలు, మూడు కళ్ళు వున్న కోడిపిల్ల పుట్టింది

దీనిని రామన్నపేట పశుపోషణ న్యూక్లియంలో వుంచారు.

వెటర్నరీ అసిస్టెంటు సర్జన్ డాక్టర్ జగన్ మోహన్‌రావు పర్యవేక్షణలో యిది పెరుగుతున్నది.

ఎన్నికల పొత్తు సంజీవరెడ్డి వివరణ

భువనేశ్వర్, మే 4

కోటీశ్వరులైన ప్రతి శ్రీ పురుషుడు, తన స్వార్థ ప్రయోజనాలు సాధించుకోడానికి పార్టీలు ఏర్పాటు చేసుకొంటే హింసాయుత, విచ్ఛిన్నకర శక్తులు బలపడతాయని సిండికేటు నాయకుడు శ్రీ సంజీవరెడ్డి నేడిక్కడన్నారు.

ఒరిస్సా సిండికేటు నిర్మాణానికి సంబంధించి రెండు రోజులపాటు చర్చలు జరిపిన అనంతరం ఆయన పత్రికలవారితో మాట్లాడారు.

ప్రజాతంత్ర సూత్రాలను విశ్వసించే యితర పార్టీలలో ఎన్నికల సర్దుబాటు చేసే విషయం అఖిలభారత స్థాయిలో అధిష్ఠానం పరిశీలిస్తుందని అన్నారు.

కనబడుటలేదు

దాట్ల రామకృష్ణంరాజు. వయస్సు 18 సంవత్సరాలు సన్నగా ఉంటాడు ఎత్తు 4½ అడుగులు పొట్టమీద పెద్ద పుట్టుమచ్చ (లైటుగా) ఉన్నది ఆచూకీ తెలిసినవారికి తగినబహుమతి ఇవ్వబడును

మీ తల్లి దాట్ల విచారంతో ఉన్నది ఎక్కడఉన్నా వెంట నేతిరిగి రావలసిందిగా కోరుతున్నాను.

దాట్ల భాస్కరరాజు
పెనుమంట్ర
తణుకు తాలూకా, వ.గో. జిల్లా.

విశాలాంధ్ర
(రాజకీయ వారపత్రిక)
మే 7వ తేదీ సంచిక విశేషాలు

—పార్టీ నిర్మాణ పరిస్థితి — లెనిన్ శిక్షణ శిబిరంలో చర్చపై కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు ముగింపు ప్రసంగం.
—మార్క్సిస్టుపార్టీ పచ్చిలపకాళవాద పాపఫలమే నక్సల్‌బరీవాదం
—విద్యార్థుల లేత మనస్సులను చిత్రవధ చేస్తున్న నేటి పరీక్ష విధానం
—అమెరికా దురాక్రమణ రాజకీయ వికటాట్టహాసానికి వెనుకగల ఆర్థిక హేతువులు.
—ప్రపంచ సామ్రాజ్యవాదాన్ని ప్రతిఘటించండి — ప్రపంచ ట్రేడ్ యూనియన్ సమాఖ్య పిలుపు.
—గిరిజనులపై సాగుతున్న దోపిడీ — ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సభ హెచ్చరిక.
—బంజరు పోరాట యోధుల అనుభవాలు—సచిత్ర సమీక్ష.
—ఆంధ్రప్రదేశ్‌లో లఘు పరిశ్రమలు—కొన్ని సమస్యలు.
—కార్మిక ప్రయోజనాలను దెబ్బగొట్టే ఆంధ్ర ప్రభుత్వ పారిశ్రామిక సంబంధాల బిల్లు.
—జాతీయ, అంతర్జాతీయ రాజకీయాలు, వ్యాఖ్యలు - విమర్శలు, విప్లవ కవ్వలు, ముఖాముఖీ వగైరా.

కాంబోడియాలో తీవ్ర పోరాటం

మెకాంగ్ తూర్పుప్రాంతంపై విముక్తిదళాల అజమాయిషీ

నాంఫెన్, మే 4

కాంబోడియా రాజధాని నాంఫెన్‌నుండి స్వీరియాంగ్ రాష్ట్రానికి, పారట్‌బీకకు, సైగాన్‌కు వెళ్ళే రవాణాలో మెకాంగ్ నదిపైనున్న పడవ వంతెనను విముక్తి దళాలు స్వాధీనం చేసుకున్నట్లు నేడిక్కడ తెలియవచ్చింది.

మెకాంగ్ నదికి తూర్పున వున్న కాంబోడియా అంతా విముక్తి దళాల ఆధీనంలో వున్నట్లు కనిపిస్తున్నదని రాయిటర్ వార్తా సంస్థ తెలుపుతున్నది.

అమెరికన్ విమానాల సహాయంతో దక్షిణ వియత్నాం, కాంబోడియా, లావోస్ లో ఎదురుదెబ్బలు తిన్నారన్న వాస్తవాన్ని పెట్టిడిస్తున్నారని పేర్కొన్నది

వియత్నాం, లావోస్‌లలో యుద్ధాన్ని పొడిగించడం ద్వారా నిక్సన్ ప్రభుత్వం తీవ్రంగా నష్టపోయింది. ఇప్పుడు కాంబోడియాలోకి విస్తరించడం ద్వారా తన సమాధిలోనికి మరో అడుగు వేసింది అని నాన్‌దాన్ విమర్శించింది.

"అమెరికాకు సమాధి కడతాం"

సిహనౌక్ ప్రకటన

హాంగ్‌కాంగ్, మే 4

ఇండోచైనాలోని వామపక్ష శక్తుల ఐక్యత, అమెరికాకు, అమెరికాబంట్లకు సమాధి కడుతుందని వదవీచ్యుతులైన కాంబోడియా రాజు సిహనౌక్ ప్రకటించారని పెకింగ్ రేడియో ప్రసారంద్వారా తెలిసింది.

నిక్సన్ అమెరికా సైన్యాలను కాంబోడియాలోకి పంపడం పూర్తిగా అసందర్భమైన చర్య అని సిహనౌక్ తన రెండవ ప్రకటనలో పేర్కొన్నారు.

కాంబోడియాలో అమెరికా సైన్యాల జోక్యం విషయమై సిహనౌక్ గత మూడు రోజులుగా రెండు ప్రకటనలు విడుదల చేశారు.

కాంబోడియాలోని ప్రస్తుత ప్రభుత్వాన్ని కూలదోసి ఏకైక ఉద్దేశంతో అమెరికా సైనిక జోక్యం చేసుకుంటున్నదని ఆయన మే 2 వ తేదీన చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

అమెరికాకు వ్యతిరేకంగా, వియత్నాం, కాంబోడియా, లావోస్ ప్రజలు ఒక ఐక్య సంఘటనను ఏర్పాటు చేయబోతున్నారని, ఆ ఐక్యసంఘపు అతి త్వరలోనే సామ్రాజ్యవాదానికి, దాని బంట్లకూ సమాధి కట్టబోతున్నదని వదవీచ్యుతులైన కాంబోడియా రాజు సిహనౌక్ చెప్పారు.

కాంబోడియాలో అమెరికా దుర్మార్గ అహంకారానికి, నిగ్గులేమికి, వంచనకూ, పాశవిక ప్రవృత్తికి నిదర్శనమని సిహనౌక్ అభివర్ణించారు.

నామ్‌పెన్ ప్రభుత్వంతో పోరాడే కాంబోడియా గెరిల్లాలతో సహకరించవలసిందిగా ఆయన నాలుగు రోజుల క్రిందట వలు దేశాలకు విజ్ఞప్తి చేశారు. మార్సిలో వదవీచ్యుతులైన వెంటనే, సిహనౌక్ పెకింగ్‌కు గ్రహించి అక్కడ ఉత్తర వియత్నాం, వియట్‌కాంగ్, పాథెట్‌లావో నాయకులతో చర్చలు జరిపారు.

అమెరికా వ్యతిరేక పోరాటంలో, సిహనౌక్‌తో తాము అన్ని విధాల సహకరిస్తామని ఆ నాయకులు ప్రకటన చేశారు.

అమెరికా యుద్ధోన్మాదం; హనోయ్ రేడియో ఖండన

హాంగ్‌కాంగ్, మే 4

కాంబోడియాలో అమెరికా సైన్యంపై హనోయ్ దాడిచేస్తే, ఉత్తర వియత్నాంలో అమెరికా బాంబులు కురిస్తుందని, అమెరికా చేసిన బెదిరింపును "యుద్ధోన్మాద ప్రేలాపన"గా హనోయ్ రేడియో అభివర్ణించింది.

నిన్న ఒక వ్యక్తిగత సమావేశంలో అమెరికా రక్షణ మంత్రి మెల్విన్‌లియార్డ్ పై విధంగా బెదిరించారనీ, ఆ బెదిరింపు సామ్రాజ్యవాదం యొక్క క్రూరమైన స్వభావాన్నీ, మొండివైఖరిని ప్రతిబింబిస్తున్నదని హనోయ్ రేడియో విమర్శించింది.

అమెరికా సామ్రాజ్య వాదులు చాలకాలం నుంచి దక్షిణ వియత్నాంలోనూ, లావోస్‌లోనూ తమ యుద్ధవర్యలను కొనసాగిస్తున్నారని, ఇప్పుడు ఆ యుద్ధ కార్యకలాపాలను కాంబోడియా వైపు మళ్ళించారని హనోయ్ రేడియో అమెరికా విధానాన్ని అభివర్ణించింది.

అమెరికా సామ్రాజ్యం 1965 నుంచి 68 వరకూ వైమానిక, నౌకా శక్తులతోనూ ఉత్తర వియత్నాంపై దాడులు చేసినప్పటికీ, వారు ఘోరపరాజయాన్ని పొందారనీ, వారిప్పుడు మళ్ళీ ఇండోచైనాలో అగ్గితో ఆటలాడాలనుకుంటే, వారికి మళ్ళీ పరాజయం తప్పదని హనోయ్ రేడియో హెచ్చరించింది.

అమెరికా పగటి కలలు

వాషింగ్టన్, మే 4

కాంబోడియాలోని స్థావరాలపై గనుక కమ్యూనిస్టులు కోల్పోయినట్లయితే దక్షిణ వియత్నాంలో యుద్ధ స్వభావమే మారిపోతుందని అమెరికా రక్షణమంత్రి మెల్విన్‌లియార్డు చెప్పారు.

"కాంబోడియాలో స్థావరాలు లేకుండా ప్రస్తుతం పోరాడుతున్న రీతిగా హనోయ్ పోరాడకూడదని "అమెరికా న్యూస్ అండ్ వర్ల్డు రిపోర్టు"కి ఇచ్చిన ఇంటర్వ్యూలో అధికారప్రకటనలో పేర్కొన్నారు.

ఆయన అన్నారు.

కమ్యూనిస్టు సేనలు నష్టపడకుండా కాపాడుకోనేందుకు కాంబోడియాలోని స్థావరాలు గత రెండు సంవత్సరాలుగా బాగా ఉపకరించాయని లియార్డు అన్నారు.

వియత్నాంలో కమ్యూనిస్టు సేనలు బాగా దెబ్బతినే సమయంలో వాటికు కాంబోడియాలోని స్థావరాలకు రప్పించి విశ్రాంతి తీసుకొనేటట్లు. ఆయుధ సరఫరాలు స్వీకరించేటటువంటివి. తిరిగి వియత్నాంలోనికి పంపుతున్నారని ఆరోపించారు.

కాంబోడియాలోనికి అమెరికా, దాని మిత్రదేశాల సేనల ప్రవేశంతరం దండయాత్రతో సమానం కాదని, దక్షిణ వియత్నాంలో ఉత్పన్నమైన పరిస్థితిని ఎదుర్కొనేందుకు ఆత్మరక్షణ చర్యగా ఇది జరిగిందని ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు మార్కోస్ నిన్న ఇక్కడ చెప్పారు.

దేశభక్తి సేనల విజృంభణ

న్యూఢిల్లీ, మే 3

కాంబోడియాలోకి ప్రవేశించిన అమెరికా, దక్షిణ వియత్నాం సేనలపై దేశభక్తి సేనలు విజృంభించి తొలిదాడి జరిపినట్లు ఆస్ట్రేలియా రేడియో ప్రకటించింది

భారీ మోర్టార్లతో దేశభక్తి సేనలు అమెరికా స్థావరంపై దాడులు జరిపినట్లు సైగాన్‌లోని అమెరికా సైనిక ప్రతినిధి తెలియజేశారు ఈ దాడిలో 8 మంది అమెరికా సైనికులు మృతి చెందారు.

అమెరికా ప్రగల్భాలు

కాంబోడియాలో ప్రవేశించిన తమ సేనలు 1084 మంది శత్రు సైనికులను తుంచివేసినట్లు అమెరికా ప్రతినిధి తెలియజేశారు. ఈ రోజు రాత్రి వరకు 242మంది శత్రు సైనికులను పట్టుకొన్నట్లు కూడ ఆ ప్రతినిధి తెలియజేశారు.

ఈ దాడులలో అమెరికా సైనికులు 41 తుపాకులను మాత్రమే స్వాధీన పరచుకున్నారు.

పెద్ద ఎత్తున దాడులు జరిపి శత్రువులను చాల మందిని చంపినట్లు పేర్కొంటున్న అమెరికా సైనిక ప్రతినిధి 41 తుపాకులకన్న ఎక్కువ తుపాకులను స్వాధీన పరచుకోవడంలో ఎందుకు తమ సైనికులు విఫలమయ్యారో తెలియచేయలేదు.

కాంబోడియాకు 15 మైళ్ళలో వియత్నాం విమానాలు నాపాం బాంబులను వేశాయి.

మూడవరోజు నేడు అమెరికా పెద్దఎత్తున దాడులు జరిపినప్పటికీ, కమ్యూనిస్టుప్రధాన కార్యాలయాన్ని కనుగొనటంలో విఫలమయింది.

సిడ్నీలో ప్రదర్శనలు

సిడ్నీ, మే 3

వియత్నాం, కాంబోడియాలో అమెరికా చర్యలకు నిరసన తెలియచేస్తూ సిడ్నీ, మెల్బోర్న్‌లలో అమెరికా కాన్సులేట్ కార్యాలయంముందు నేడు ప్రదర్శనలు జరిగాయి.

సిడ్నీలో దాదాపు 100 మంది పోలీసులను ఓడించి నగర ప్రధాన వీధులలో ప్రదర్శన జరిపారు. పైకోబోర్డులను ధరించిన ప్రదర్శకులు ప్రతి కూలురీ సమావేశాలు ఏర్పాటుచేసి, అమెరికా చర్యలను ఖండించారు

మెల్బోర్న్‌లో దాదాపు 800 మంది యూనివర్సిటీవిద్యార్థులు అమెరికా కాన్సులేట్ కార్యాలయంముందు ప్రదర్శన చేశారు.

ఈ ప్రదర్శనలో 300 మంది విద్యార్థులతో ఇతర ప్రజలుకూడా పాల్గొన్నారు.

టోక్యోలో ఖండన

బెర్‌గ్రేడ్, మే 3

కాంబోడియాలోకి అమెరికా సైన్యాల ప్రవేశంచర్యాన్ని యుగోస్లావియా అధ్యక్షుడు టిటో నేడు ఖండించారు.

చేసిన దేశాన్ని దూర ప్రాంతంలోని మిలటరీ కూటముల అక్రమించుకుంటున్నాయని టిటో వర్ణించారు.

అమెరికా అధ్యక్షుడు నిక్సన్ నిర్ణయంపై మొదటిసారిగా యుగోస్లావియా అధికారపత్రికలో వ్యాఖ్యానాన్నియిస్తూ మిలటరీ కూటములలోకి తన దేశంలాగబడకుండా వుండేందుకు, అధికారంనుండి తొలగింపబడినకాంబోడియా నాయకుడు ప్రిన్స్‌సిహనౌక్ చేయకతగినంత చేశారని టిటో పేర్కొన్నారు.

అయితే ప్రతి ఒకటి సిహనౌక్ పైనే ఆధారపడిలేదు. అమెరికా దర్శకత్వాన్ని మానవజాతి వ్యతిరేకించాలి అని టిటో అన్నారు.

ఇండొనేషియా ప్రతిపాదనకు బర్మా తిరస్కృతి

కాంబోడియా సమస్యపై మే 16, 17 తేదీలలో జరిగే ఆసియాదేశాల సమావేశానికి బర్మా హాజరుకావడానికి అధికారయుతంగా నిరాకరించింది.

కాంబోడియా సమస్యను తర్చించేందుకు ఇండొనేషియా 20 ఆసియాదేశాలసమావేశం జరగాలని ప్రతిపాదించింది.

బర్మా తిరస్కారాన్ని ఇండొనేషియా ప్రభుత్వానికి తెలియజేయటం జరిగిందని సైనిక ప్రతినిధి తెలియజేశారు.

నైవేలీ కార్మికసమ్మె పరిష్కారయత్నాలు

మద్రాసు మే 4

కార్మిక సమ్మె సర్వత్ర సానుకూలంగా మే 2 వ తేదీ నుండి దక్షిణ అర్కాటులోని నైవేలీ బ్రిక్ కర్మాగారాలలోనికి వెళ్ళటానికి నిరాకరించారు.

ప్రస్తుతం పని నిలిచిపోయిన యూనిట్లలో తమిళనాడుకు 40 శాతం విద్యుత్తు సరఫరాచేసే 500మెగావాట్ల థర్మల్ స్టేషనుపుంది. ప్రొద్దున 6 గంటలకు సరఫరా ఆగిపోయింది. పెద్ద పరిశ్రమల ఉత్పత్తిని ఇది బాగా దెబ్బతీయగలదని ఇక్కడి వాళ్ళు ఆందోళన చెందుతున్నారు.

ఎలక్ట్రిసిటీ పెంచాలని 16 500 మంది. కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. రాష్ట్ర లేబర్ కమిషనర్, మానేజ్‌మెంటు కార్మిక ప్రతినిధులను సంధానంలోకి పిలిచారని ఒక వార్త.

నైవేలి పట్టణంలో పరిస్థితి ఆదుపులోనే ఉన్నదని ఉన్నత పోలీసు అధికార్లు కథనం.

పోయినవారం ఇక్కడ పోలీసులు అనేక సార్లులాఠీఛార్జీ, రెండుసార్లు తుపాకి కాల్పులు చేసిన సంగతి పాఠకులకు విదితమే

రాష్ట్ర విద్యుత్తు కి బోర్డు నుండి 50 55 శాతం హైటెన్షన్ పవర్ సరఫరా చేసే పెద్ద పరిశ్రమలకు ఈనాటి చార్జి నిష్టం కలిగిస్తుంది.

రైల్వే ఆదాయం పెరుగుదల

న్యూఢిల్లీ, మే 3

రైల్వే టిక్కెట్ల అమ్మకంవలన రైల్వే ఆదాయం పెరిగింది. టిక్కెట్టు లేకుండా ప్రయాణంచేసారికి ఎక్కువ పెనాల్టీలు విధించే పద్ధతిని ప్రవేశపెట్టిన 1969 జూన్ నుండి 8 నెలలలో టిక్కెట్ల అమ్మకం 12 కోట్లు పెరిగింది.

టిక్కెట్టు లేకుండా ప్రయాణం చేసే వారిని కనుగొనేసంఖ్య 72 శాతంకు తగ్గింది. 1969 జూన్ నుండి 8 మాసాలలో అక్రమంగా ప్రయాణం చేస్తున్న 18 లక్షల కేసులను కనుగొన్నారు. 1968-69 సంవత్సరంలో టిక్కెట్టు లేకుండా ప్రయాణం చేస్తున్నందుకు 66 లక్షల మందిని పట్టుకొన్నారు.

టిక్కెట్టు లేకుండా ప్రయాణం చేసే వారిపై ఎక్కువ పెనాల్టీ విధించటంతోపాటు, ఈ చెడ్డ పద్ధతికి వ్యతిరేకంగా అన్ని రైల్వేలలో బాగా ప్రచారం జరిగింది.

టిక్కెట్టు లేకుండా ప్రయాణం చేయటానికి వ్యతిరేకంగా జరిగిన ప్రచారంలో గ్రామ పెద్దలు, బాయ్‌స్కౌట్లు, విద్యార్థులు, వాలంటీర్ సేవ్రను సంస్థల సహకారాన్ని వినియోగించుకున్నారు.

విద్యార్థులలో అశాంతి: కారణాల పరిశీలనకు కమిటీ ఏర్పాటు

న్యూఢిల్లీ మే 3

యూనివర్సిటి ఆవరణలలో విద్యార్థుల అశాంతికిగల కారణాలను పరిశీలించి, ఆరోగ్య పద్ధతిద్వారా ఫామాశిక్షణను తీసుకుని వెళ్ళేందుకై, దేశంలో యువజనులతో చర్చలు జరిపేందుకు కేంద్ర విద్యా సలహా మండలి, ఒక కమిటిని ఏర్పాటు చేసింది.

సలహామండలి 68 వ సమావేశం నేడిక్కడ ముగిసింది. ప్రాథమిక విద్యా పథకాన్ని పరిశీలించి, 14 సంవత్సరాలలోపు వారికి నిర్బంధ విద్యను కలిగించేలాని రాజ్యాంగంలోని 45 ఆర్టికల్ అదేశక సూత్రాన్ని కనీసం 1981 నాటికైనా అమలు పరచటానికి తగు సూచనలు చేసేందుకు మరొకకమిటీనియమించారు. స్వాతంత్ర్యం వచ్చిన 10 సంవత్సరాలలో 14 సంవత్సరాల లోపు వారికి నిర్బంధ విద్యా సౌకర్యం కలిగించాలని రాజ్యాంగంలోని అదేశక సూత్రంలో పేర్కొన్నారు.

శివసేన రౌడీల ఉన్మాద చర్యలు

సలుగురికి గాయాలు

బొంబాయి, మే 3

నేడిక్కడ దాదర్ ప్రాంతంలోని లెనిన్ శతజయంతి ఎగ్జిబిషన్‌లో కొందరు శివసేన మద్దతుదార్లయిన గుండాలు రాళ్ళు, సోడాబుడ్లు ఎసరి దాడి చేయగా ముగ్గురు పిల్లలతో సహా ఒక వ్యక్తి గాయపడ్డారు.

ఈ లెనిన్ శత జయంతి ఎగ్జిబిషన్‌ను బొంబాయి సోవియట్ కాన్సులర్ జనరల్ యన్. పి అర్బెనోవ్ ప్రారంభించారు.

అయితే యింత రభస జరిగినా ఆయన తన ఉపన్యాసాన్ని కొనసాగించారు. ఈ సందర్భంలో ఇద్దరు వ్యక్తులు పోలీసులు అరెస్టు చేశారు. గాయపడ్డవారికి ప్రథమ చికిత్స చేశారు.

పార్టీ ఆఫీసుపై దాడి

ఇక్కడికి కొన్ని వర్తాంగుల దూరాన పరేల్‌లో ఈ శివసేన రౌడీలు కమ్యూనిస్టు పార్టీ ఆఫీసుపై దాడిచేశారు. అక్కడి విలువైన గ్రంథాలన్నిటినీ ధ్వంసం చేశారు. ఆఫీసు రికార్డులు, పత్రిలను నాశనం చేశారు. అక్కడి ఆఫీసులో ఉన్న ముగ్గురు కార్యకర్తలను తీవ్రంగా కొట్టారనికూడా తెలుస్తోంది.

పింఛనులో కరువుభత్యం విలీనం

శ్రీ సేఠీ వివరణ

న్యూఢిల్లీ, మే 4

పింఛనులో కరువుభత్యాన్ని విలీనం చేసే సమస్యను మూడవ వేతన సంఘం పరిశీలిస్తే హర్షణీయమని ఆర్థిక శాఖ స్టేట్ మంత్రి శ్రీ వి. వి. సేఠీ నేడు లోక్‌సభలో అన్నారు.

అయితే వేతన సంఘాన్ని వేతన స్వరూపాన్ని పరిశీలించడానికి నియమించినందున ఆ సంఘం పరిశీలనాంశాలలో పింఛనులో కరువుభత్యాన్ని విలీనం చేసే సమస్యను చేర్చడానికి అవుతుందని తిరస్కరించారు.

ఇటీవలనే కొంత సహాయాన్ని పొందిన పింఛనుదార్లకు పట్ల ప్రభుత్వానికి బాగా నానుభూతి ఉన్నదని శ్రీ జార్జి ఫెర్నాండెజ్‌కు శ్రీ సేఠీ సమాధానం చెప్పారు.

పింఛనులో కరువుభత్యాన్ని విలీనం చేసే సమస్యను యింతకు ముందు అనేకార్లు తిరస్కరించడం జరిగిందని శ్రీ సేఠీ సమాధానమిచ్చారు.

రైల్వేలనిర్వహణలో కార్మికులకు స్థానం

పథకంరూపొందిస్తున్నట్లు శ్రీ నందా వెల్లడి

న్యూఢిల్లీ, మే 4

రైల్వేల పాలనా నిర్వహణలో కార్మికులు పాల్గొనేటట్లు చేసే పద్ధతిని క్రమేపీ సాధించడానికి ఒక కొత్త పథకాన్ని రూపొందిస్తున్నామని రైల్వేశాఖ మంత్రి శ్రీ గుల్జారీలాల్‌నందా నేడు రాజ్యసభలో ప్రకటించారు.

రైల్వేబోర్డులో కార్మికుల ప్రతినిధులకు స్థానమివ్వనంత మాత్రాననే, ఆశించే లక్ష్యం నెరవేరబోదని తాము యోచిస్తున్నట్లు, తంద్ర శేఖరన్ ప్రశ్నకు సమాధానంగా రైల్వే మంత్రి చెప్పారు.

రైల్వే పరిపాలనా వ్యవహారాలలో కార్మికుల ప్రతినిధులకు స్థానం ఇవ్వాలని తాము గతంలో పెక్కు సందర్భాలలో పేర్కొన్నామనీ, అయితే అందుకు సంబంధించిన సమగ్ర పథకాన్ని ప్రస్తుతం రూపొందిస్తున్నామని శ్రీ నందా ప్రకటించారు.

కార్మిక సమస్యలను పరిశీలించే నిమిత్తం కార్మిక సంఘం నాయకులనుకూడా రైల్వే బోర్డులో చేర్చుకుంటూనా అని అంతకు ముందు శ్రీ ఎ. డి. మణి ప్రశ్నించారు.

కార్మికసంఘం ప్రతినిధుల సహకారాలనూ, సలహాలను మేము బలపైనవిగానే భావిస్తాం. అయితే కార్మికసంఘం నాయకులను రైల్వే బోర్డులో చేర్చుకోవడం ప్రస్తుతానికి సాధ్యమయ్యే తాము భావిస్తున్నామని రైల్వేశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ రోహన్‌లాల్ చతుర్వేది సమాధానమిచ్చారు.

రైల్వే బోర్డును స్వయం ప్రతిపత్తిగల సంస్థగా మార్చడానికి ప్రభుత్వం అభిప్రాయపడలేదని కూడా ఆయన పేర్కొన్నారు.

రైల్వేబోర్డు కార్యకలాపాల విషయమై కొన్ని సూచనలు వచ్చిన దృష్ట్యా, రైల్వే బోర్డు నిర్మాణ విషయమై పూర్తి పరిశీలనం జరుగుతుందని శ్రీ చతుర్వేది, పట్టణ యాదవ్ ప్రశ్నకు సమాధానంగా తెలియచేశారు.

రైల్వేబోర్డు స్వయం, స్వతంత్రతను పునర్వ్యవస్థీకరించే పథకంగా తాము పట్టుల పరిశీలనను, సూచనలను కూడా పరిగణనలోకి తీసుకుంటామని శ్రీ చతుర్వేది చెప్పారు.

రైల్వేబోర్డుకు, రైల్వే మంత్రిత్వశాఖకు ఉన్న పరస్పర సంబంధాల గురించి అడిగిన ప్రశ్నకుసమాధానం చెబుతూ, రైల్వేబోర్డు ప్రధానమంగా 1905 లో స్థాపించబడినదనీ, అది అప్పటినుంచి రైల్వేల యాజమాన్యం, సాంకేతిక విషయాలను పరిశీలించే సంస్థగా పుంటున్నదని రైల్వేల డిప్యూటీమంత్రిసమాధానమిచ్చారు.

రైల్వేల దైనందిన కార్యకలాపాలపై రైల్వేబోర్డుకు అధికారం ఉన్నా మాట నిజమే అయినా, రైల్వే విధానాలను మాత్రం రైల్వే మంత్రిత్వ శాఖయే రూపొందిస్తున్నదని శ్రీ చతుర్వేది పేర్కొన్నారు.

త్రిగుణసేన్ హెచ్చరిక

(1 వ పేజీ తరువాయి)

ప్రకారం మందుల ధరలను తగ్గించుటలో ఉత్పత్తిదారులు ఏదైనా మోసం చేయదలిస్తే ప్రభుత్వంసహించదని. వాళ్ళ అటువంటి ప్రభుత్వం కట్టిస్తుంది. అవసరమైతే మందుల పరిశ్రమను ప్రభుత్వం స్వాధీనంచేసుకుంటుంది" అని శ్రీత్రిగుణసేన్ అన్నారు.

మందుల ధరలను తగ్గించి వాటిధరలను నిర్ణయించుటపైన, దానిపై మందులపరిశ్రమ ప్రతికార్యపైవచ్చిన వార్తలపై రాజ్యసభలో నేను సామాన్య తీర్మానం ప్రవేశపెట్టబడింది. దానిపైజరిగినచర్చకు సమాధానమిస్తూఆయనీ విషయాన్ని చెప్పారు.

నిర్ణయించబడిన ధరలకే మందులమ్మబడేటట్లు చూడవలసిన బాధ్యత ప్రభుత్వానిదని శ్రీ సేన్ అన్నారు. ఎలాంటి లొసుగులు లేకుండా ఒడంబడిక తయారుచేయబడిందని ఎవరూ దీనిని ఉల్లంఘించలేరని ఆయన అన్నారు.

ఉన్న మధ్యలో శ్రీయం. కె మెహతా (స్వతంత్రపార్టీ) పాల్గొంటూ మందుల పరిశ్రమను ప్రభుత్వం స్వాధీనం చేసుకునే విషయమై ప్రశ్నించారు.

శ్రీత్రిగుణసేన్ జవాబు చెప్పుతూ నిర్దిష్ట ఉత్పాదక శక్తి క్రమగుణంగా మందులను యథేచ్ఛగా ఉత్పత్తి చేయుని పక్షంలో అత్యవసరమైన మందులు సరిగా లభించవన్నారు. మందుల ఉత్పత్తిదారులు ఈ విధంగా చేస్తారని తాను ఆశిస్తున్నానన్నారు. అయితే ఉత్పత్తిదారులు గనుక యీ విధముగా చేస్తే ప్రభుత్వం మౌనం వహించి కేవలం ప్రేక్షకులిలా వుండకుండ మందుల పరిశ్రమను స్వాధీనం చేసుకోగలదని ఆయన స్పష్టం చేశారు.

రాష్ట్రపతి ఎన్నిక విచారణలో శ్రీ మాలిక్ వాదన

న్యూఢిల్లీ, మే 4

గత సంవత్సరం రాష్ట్రపతి ఎన్నికలో సంజీవరెడ్డిపై ప్రచురించిన కరపత్రం ప్రచురణకూ ఎంపికాకటానికి కారణము డిప్యూటీ న్యాయశాఖ మంత్రి యూసుఫ్ అలీ, యంగ్ బర్క్, సత్యులేని పిటిషనర్ తరపున న్యాయవాది శ్రీ మాలిక్ నేడు మద్రాసు కోర్టులో తమ వాదనను ప్రారంభిస్తూ చెప్పారు.

రిటర్నింగ్ అధికారి శ్రీయుతులు యూసుఫ్, శరీమతులు. మోహన్‌తారియా, చంద్రశేఖర్ అయ్యర్ సహాయ, వీరందరి సాక్ష్యాలను చదివి విని పరిశీలించి 'వీరంతా నిందితులే కాక బద్ధశత్రువులని శ్రీ మాలిక్ వాదించారు.

కోర్టులో వీరు ఇచ్చిన ప్రకటనలలో వైవధ్యాలున్నట్లు కనబడుతున్నాయనీ, అంతే కాక ఆ ప్రకటనలలోనే సంజీవరెడ్డిపై ప్రచురించిన కరపత్రాన్ని చదివి ప్రచురించి, ఎంపికం చేసినారనడానికి ఆధారాలున్నవని శ్రీ మాలిక్ తమ వాదనను కొనసాగిస్తూ పేర్కొన్నారు.

పైన పేర్కొనబడినవారు, ఇంకా జగన్ నారాయణ్, యస్. యమ్. వెంకట్, సిద్దయ్య (పార్లమెంటు సభ్యులు) అందరూ కూడా తాము శ్రీ వి. వి. గిరిని బలపరచినట్లు అంగీకరించారు. ఆ కరపత్రాన్ని పంచిరని చెప్పబడుతున్న వ్యక్తులపట్ల పిటిషనర్లకు ఎలాంటి శత్రుభావం లేదని శ్రీ మాలిక్ వాదించారు.

దరఖాస్తుదారుడైన శ్రీ అబ్దుల్‌ఘనీదార్ మొదట దరఖాస్తులో పేర్కొన్న వివరాలూ, తర్వాత కోర్టులో ఇచ్చిన సాక్ష్యానికీ మధ్య వ్యత్యాసమున్నమాట నిజమే అయినా, అది అట్టే ప్రాముఖ్యంగల అంశం కాదని అయన అన్నారు.

కరపత్రం సంబంధంలోఅభ్యర్థిపైన ఆరోపణ యొక్క ప్రభావం పిటిషనర్పై శ్రీ అబ్దుల్‌ఘనీదార్ ముఖ్యంగా చెప్పారని న్యాయవాది మాలిక్ వాదించారు. మంత్రి యూసుఫ్‌పరీక్ పైన పిటిషనర్ ఖాదీ ద్వేషంవుందన్న వాదనను శ్రీ మాలిక్ ఖండించారు.

శ్రీ ధారీకు ఇంతకు ముందు తన్నుకు కేసులను జరాయించే అలవాటు ఉందన్న ఆరోపణకూడా నిరాధారమైందని న్యాయవాది మాలిక్ తిరస్కరించారు.

ప్రధానికి ప్రత్యేక గృహం

శ్రీమతి గాంధీ వివరణ

న్యూఢిల్లీ, మే 4

ప్రధానికి ప్రత్యేక ఎద్దలో నుండే గృహ నిర్మాణం ఆలోచన నిలిపివేయలేదనీ, అయితే అది గొప్ప ప్రాధాన్యం లేనిదని ప్రధాని శ్రీమతి గాంధీ నేడు లోక్ సభలో వివరణ ఇచ్చారు.

మంత్రుల గృహ నిర్మాణంపైన అనుబంధ ప్రశ్నల కాలంలో కమ్యూనిస్టు సభ్యులు శ్రీ యమ్. యం. జెనర్కికి సమాధానమిస్తూ ప్రధానమంత్రికి ప్రత్యేకమైన గృహం అవసరమేనని అయితే అది పెద్ద ఇలు అనే దృష్టిలోగాక ఆఫీసుకు తగినస్థలం తదితరాలను దృష్టిలో పెట్టుకోవాలని శ్రీమతి గాంధీ సమాధానమిచ్చారు. అటువంటి గృహ నిర్మాణానికై ఒక ఆలోచన ఉందనీ, ఈ ఇల్లు నా కోరికలందరు ప్రధానులకుశాశ్వత గృహంగా ఉండాలని నా భావన...ఇప్పటి వరకు అటువంటి భవనం లేదు. ఈ భవనం మే మిస్తునే నిర్మించడం లేదనీ ఇది ఒక ప్రణాళిక మాత్రమే నని దీనికి అధికతర ప్రాధాన్యత ఇవ్వాలని మేమను కోవటంలేదు అని ఆమె చెప్పారు.

ఇటువంటి ఇల్లు భవిష్యత్తులో కూడా చాల అవసరమనీ సందర్భార్థం వచ్చినవారు, ప్రతినిధి వర్గాలు, తదితరులకు అసౌకర్యంగా లేని ప్రధానమంత్రిఇల్లొకటికావాలనిఅన్నారు.

అయితే శ్రీ బెన్జు ఈ సమాధానంతో సంతృప్తి చెందినట్లుపుపించలేదు. తీన్ మూర్తి భవన్ మూడు ముఖాలగల భవనంగా పిలువబడింది. దీన్ని నాలుగో ముఖంగా మేము తీసుకోవచ్చా అని ఆయనఅన్నారు.

ప్రస్తుతం బంగళాల్లో తలదాచుకున్న మంత్రుల స్థానాలు కేటాయిస్తుపైన ప్రశ్నలకు సమాధానమిస్తూ, బంగళాలున్న ప్రాంతాన్ని పునరాభివృద్ధిచేసే పనున్న దనీ కంగా పరిశీలనలోనే ఉందని గృహనిర్మాణశాఖమంత్రి శ్రీ కె. కే. షా అన్నారు ఈ సమస్యపై ఒక కమిటీ ఏర్పాటు చేయబడుతుందని ఆయన తెలిపారు.

1963 నుండి 1968 వరకు భారత్‌లో నున్న అన్వేషణ కార్యక్రమంలో సోవియట్ నిపుణులు సహకరించారని ఆయన చెప్పారు.

కేరళ సెక్రటేరియట్ ఉద్యోగుల ఆందోళన

తిరువనంతపురం, మే 4

కేరళ సెక్రటేరియట్ అసోసియేషనుకు చెందిన 1200 మంది రెండవరోజు కూడా నిరాహారదీక్ష చేపట్టి ఉద్యమం నిర్వహించారు.

నాకు ఐ. ఎ. యస్ డిప్యూటీ కలెక్టర్లుగా డిప్యూటీ కార్యదర్శులనియమిస్తూ ఆదేశాలిచ్చిన ప్రభుత్వ తీర్మాన విరసనగా యీ ఆందోళన జరుగుతున్నది.

22½ అడుగుల పాము

మదురై, మే 3

లిగాస్సీ నగరంలోని దక్షిణ ప్రాంతంలో ఒక డ్రైవరు 22½ అడుగుల పొడవుగల పామును బస్సులో ఢీకొట్టించి చంపివేశారు.

ఈ వార్తను ఫిలిప్పైన్ వార్తా సంస్థ నేడు తెలియజేసింది.

ఈ పాము బరువు దాదాపు 60 కిలోగ్రాములు వుంది

ఈ పాము రోడ్డుదాటుచుండగా బస్సు డ్రైవరైన నెపోలియన్ పాచ్చో కావుపీయు హెచ్చించి దానిని చక్రం క్రింద నలిపించి వేశాడు. తదనంతరం కారు నుండి దిగి ఒక పెద్ద బండతో దాని తలపై కొట్టాడు.

ఈ పాము 1963 నుండి చాలాసార్లు కనిపించిందని స్థానికులు చెప్పుకున్నారు.

దొంగ రెవిన్యూ స్టాంపుల స్వాధీనం

అల్లాహాబాద్, మే 3

రు. 500 విలువగల దొంగ రెవిన్యూ స్టాంపులను నిన్న యిక్కడ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

ఇవి మీరట్ రాష్ట్రంలో ముద్రింపబడినట్లు తెలుస్తున్నది.

సోవియట్ యంత్రాలు

(1 వ పేజీ తరువాయి)

ఉన్న కార్యక్రమంలో సోవియట్ నిపుణులకు లగినంత అనుభవం లేదుగాక అని శ్రీ కె. యస్. గుప్తా వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ కాస్పియన్ సముద్ర తీరంలో ఇదే విధమైన డ్రిల్లింగు పనిలో సోవియట్ నిపుణులకు లగినంత అనుభవం ఉందని ఆయన తెలిపారు.

1963 నుండి 1968 వరకు భారత్‌లో నున్న అన్వేషణ కార్యక్రమంలో సోవియట్ నిపుణులు సహకరించారని ఆయన చెప్పారు.

టీచర్ల పదవీ విరమణపై సుప్రీం కోర్టు స్టే

విజయవాడ, మే 4

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉపాధ్యాయుల పదోపరిమితి విషయంలో విధించిన నిబంధనల ప్రకారం, విధర మేనేజ్‌మెంట్లు తమ క్రింద పనిచేసే ఉపాధ్యాయుల పదవీ విరమణ చేయించడాన్ని నిలుపుదల అనే స్తూ ఈ రోజు సుప్రీంకోర్టు స్టే ఆర్డర్ జారీ జేసింది.

ఉపాధ్యాయులను పదవీ విరమణ చేయించడం, అక్రమమని వివక్షతతో కూడినదని ఆంధ్రప్రదేశ్ ఎలిమెంటరీ టీచర్స్ ఫెడరేషన్ (రిజిస్టర్డు) కార్యదర్శి శ్రీ బి. వి. సుబ్బయ్య, మరో 388 మంది ఉపాధ్యాయులు రిట్ దరఖాస్తులు దాఖలు జేసినందున, సుప్రీం కోర్టు స్టే ఆర్డరు మంజూరు చేసింది.

అమెరికా విద్యార్థుల సమ్మెకు పిలుపు

న్యూయార్క్, మే 4

కాంబోడియాలోకి అమెరికా సైన్యాన్ని ప్రవేశపెట్టిన నిక్సన్ నిర్ణయానికి నిరసనగా ఒక వారం పాటు విద్యార్థులు సమ్మె కొనసాగించాలని అమెరికాలోని 11 కాలేజీల విద్యార్థి సంఘాలకులు నేడు పిలుపు ఇచ్చారు.

కాంబోడియాలో తోక్యం చేసుకోవడంతో మన దేశం గడ్డు పరిస్థితిలో చిక్కుకొన్నదని, అమెరికా విద్యార్థి సంఘాలకులు కొలంబియ



గినీ ప్రతినిధివర్గం రాష్ట్రపతి గిరిని కలుసుకున్నారు.

నిరక్షరాస్యతా నిర్మూలనోద్యమం

చేపట్టవలసిందిగా కేంద్ర విద్యామంత్రి ప్రసంగం

న్యూఢిల్లీ, మే 4

దేశంలో నిరక్షరాస్యతను నిర్మూలించడానికి జాతీయ స్థాయిలో ఉద్యమాన్ని ప్రారంభించాలని కేంద్ర విద్యామంత్రి డా॥ వి. కె. ఆర్. వి. రావు, నేడిక్కడ పిలుపు ఇచ్చారు.

కొత్తగా ఎన్నికైన వయోజన విద్యపై జాతీయ సంఘం తొలి సమావేశాన్ని ప్రారంభిస్తూ, ఆయన పై విధంగా దేశ ప్రజలకు పిలుపిచ్చారు.

నిరక్షరాస్యత నిర్మూలించే ఉద్యమాన్ని ఏదో కొన్ని వారాలకు, మాసాలకూ మాత్రమే పరిమితం చేయక, ఆ ఉద్యమాన్ని కనీసం ఒక అయిదేళ్ళపాటైనా కొనసాగించాలని శ్రీ రావు హెచ్చరించారు. కాబట్టి ఆ ఉద్యమాన్ని "భారతీయ అక్షరాస్యతా పంచవర్ష ఉద్యమం"గా మనం పేర్కొనవచ్చునని ఆయన పేర్కొన్నారు.

నిరక్షరాస్యతా నిర్మూలనం జరగకపోతే మనం ఏ రంగంలోనూ అభ్యుదయాన్ని సాధించలేమని విద్యామంత్రి విజ్ఞప్తి చేశారు.

వయోజన విద్య, వయోజన అక్షరాస్యతా పథకాలకుగాను కేటాయించబడిన మొత్తాలు రు. 10 నుంచి 11 కోట్లకంటే ఎక్కువ లేవని, అకారణంగా, రాష్ట్ర స్థాయిలోకానీ, కేంద్ర స్థాయిలోకానీ, నిరక్షరాస్యతా కార్యక్రమాలను అమలు పరచడం కష్టసాధ్యమైపోతున్నదని శ్రీ రావుపేర్కొన్నారు.

15-35 సంవత్సరాల మధ్యనున్న వయస్కులను అక్షరాస్యులను చేయుటకు మాత్రమే రు. 450 కోట్లు ఖర్చు అవుతుందని విద్యామంత్రి తెలియచేశారు.

రాష్ట్రాలలో విద్యా బోధులను వెంటనే ఏర్పాటుచేయవలసిందిగా శ్రీరావూ, వివిధ మంత్రులకు విజ్ఞప్తి చేశారు.

విద్యార్థులకు పిలుపు

నిరక్షరాస్యతా నిర్మూలనకు దేశంలోని ఉన్నత పాఠశాలలు కాలేజీలు, విశ్వవిద్యాలయాల విద్యార్థులంతా కృషి చేయాలని కేంద్ర విద్యామంత్రి విద్యార్థులకు పిలుపిచ్చారు.

10 రోజులలో నక్సలైట్ల అణచివేత

హోం మంత్రి ఆశాభావం

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, మే 4

శ్రీకాకుళం, నెల్లూరుజిల్లాల ప్రభుత్వ కంట్రోలులోనే వున్నాయనీ, మైదాన ప్రాంతాలలో నక్సలైట్ల దౌర్జన్యాలను సంబంధించిన పరిస్థితులను 10 రోజులలో అణచివేయగలమని నానాకష్టాన్నుట్టుకొన్నట్టుగా రాష్ట్రహోంమంత్రి శ్రీ బుర్రా వెంకటరావు నేడిక్కడ చెప్పారు.

తీరప్రాంత జిల్లాలలో నక్సలైట్ల కార్యకలాపాలు హెచ్చుగా వున్నచోట్ల సంచారక పోలీసు గస్తీదళాలను ఏర్పరుస్తూ ఉత్తేజగావించినట్లు మంత్రి చెప్పారు.

ఆయన నిన్న ప్రొద్దువాక గ్రామానికి వెళ్లి అక్కడ ఇటీవల నక్సలైట్లచే హత్య చేయబడిన భూస్వామి కుటుంబాన్ని పరామర్శించారు. అక్కడి గ్రామస్తులకు ధైర్యం చెప్పారు.

ఐ జి పి ప్రకటన

నక్సలైట్ల అదుపుతెచ్చుకోవాల్సిన పర్యవసానాలు తాము నేటి సమావేశంలో పరిశీలించినట్లు పోలీసు ఇన్ స్పెక్టర్ జనరల్ శ్రీ ఆత్మాజయరాం నేడు పత్రికలవారికి తెలిపారు.

గత సంవత్సరంకన్నా నక్సలైట్లదాడుల సంఖ్య తగ్గిందనీ, అయితే దాడుల ప్రాంతం మాత్రం విస్తరించిందని ఆయన అన్నారు.

అనంతపురం, చిత్తూరు జిల్లాలలోనుతెలంగాణాలోనుదాడి సమాచారం అందిస్తున్నారు.

పోలీసులకు ప్రజలు సహకరించాలని ఆయన అన్నారు.

మీకు ప్రజల సహకరిస్తారా? అని ఒక విలేకరి ప్రశ్నించగా, శ్రీకాకుళం జిల్లా పాలకొండలో స్థానికులుకొందరు నక్సలైట్లను నిరోధించేందుకుప్రయత్నించారనిఇన్స్పెక్టర్ జనరల్ తెలిపారు.

నేడిక్కడ జరిగిన సమావేశంలో తూర్పు గోదావరి, ఎర్నాగోదావరి, కృష్ణా, గుంటూరు, నెల్లూరు జిల్లాల పోలీసు ఉన్నతాధికారులు పర్యటనలు జరిపారు. హోం మంత్రి ఐజిపి లూనా పాల్గొన్నారు.

3342 అమెరికా విమానాల విధ్వంసం

టోక్యో, మే 4

ఉత్తర వియత్నాంలోని ఎన్‌హుయ్, క్వాంగ్ చిన్ రాష్ట్రాలలో అమెరికాకుచెందిన రెండు విమానాలు కూల్చివేయబడ్డాయని వియత్నాం వార్తాసంస్థ నిన్న తెలిపింది. ఈ రెండింటితో కలిపి ఇప్పటికి 3 342 అమెరికా విమానాలు, ఉత్తర వియత్నాంపై పేల్చివేయబడ్డాయని హనోయినుండి వెలువడ్డ ఆ వార్త తెలిపింది.

ఉధాంట్ విచారం

ఐక్యరాజ్యసమితి, మే 4

వియత్నాం యుద్ధం మొత్తం ఇండోచైనా అంతటా ప్రజ్వరిల్లే ప్రమాదం ఏర్పడుతున్నదని ఐక్యరాజ్యసమితి సచివాలయకార్యదర్శి ఉధాంట్ నిన్న ఇక్కడ అంతర్జాతీయ మహిళా ఓటర్ల సంస్థ సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు.

"ఇక్కడ వియత్నాంలో యుద్ధ విషాదం మొత్తం ఇండోచైనా అంతటా అలముకునే ప్రమాదాన్ని మనం చూస్తున్నాం అని" ఆయన అన్నారు.

దాన్ని నివారించేందుకు మీరేదైనా ప్రతిపాదనలు చేయదల్చారా అని ఎత్తిన విలేకరులు అయినను ప్రశ్నించగా తన వద్ద కొన్ని ఆలోచనలు, ప్రతిపాదనలు ఉన్నాయని వాటిని గురించి కొద్ది రోజులలో ఒక ప్రకటనలో తెలుపగలనని ఉధాంట్ అన్నారు. వాటిని ఆయా దేశాలు ఎలా స్వీకరించేది తనకు తెలియనన్నారు.

ఉత్తరవియత్నాం కమ్యూనిస్టుపార్టీ పిలుపు

మే 19న హోచిమిన్ జయంతి సందర్భంగా దేశవ్యాపితంగా ఉత్సవము జరుపాలిందిగా ఉత్తరవియత్నాం వర్కర్స్ (కమ్యూనిస్టు) పార్టీ పిలుపిచ్చింది. ఆరోజున బహిరంగ సభలు, ప్రదర్శనలు, సదస్సులు, సాంస్కృతిక కార్యక్రమాలు దేశమంతటా నిర్వహిస్తారు.

ఈ సందర్భంగా ఇవ్వబడ్డ వినాదాలలో మనకోసం మన పోరాటంకోసం హోచిమిన్ చేసకాలం జీవించేది ఉంటాయి" అన్నది ఒకటి.

సైగాన్ ప్రతిపాదన

సైగాన్, మే 4

బుద్ధ జయంతి వియత్నాం నేత హోచిమిన్ జయంతుల సందర్భంగా మే 19న దక్షిణ వియత్నాం 24 గంటలపాటు యుద్ధ విరమణను పాటిస్తున్నదని సైగాన్ విదేశాంగ మంత్రిత్వశాఖ నేడు ప్రకటించింది.

వియత్నాంలో, ఉత్తర వియత్నాంలుకూడా దీనికి ఆమోదించినట్లయితే ఇది వియత్నాం యుద్ధంలో 15 వ విరమణ అవుతుందని మంత్రిత్వశాఖ పేర్కొంది.

జూన్ 13 ప్రదర్శనకు కమ్యూనిస్టుపార్టీ నిర్ణయం

నిజామ్లా, మే 3

జూన్ 13 వ తేదీన ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఎ. ఐ. సి. సి. సమావేశానికి హాజరయ్యేందుకు హైదరాబాద్ వస్తారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి ప్రత్యేక తీర్మానాలు ఆమోదించాలని పెండాలనీ, రాష్ట్ర పబ్లిక్ రంగంలో కనీసం ఒక్క పెద్దపరిశ్రమ నెలకొల్పాలని డిమాండ్ చేస్తూ పెద్ద ప్రదర్శనను నిర్వహించాలని భారత కమ్యూనిస్టుపార్టీ హైదరాబాద్ ప్రదేశ్ కార్యవర్గం నిర్ణయించింది.

నేడిక్కడ జరిగిన సమావేశమైన కార్యవర్గం ప్రస్తుత రాజకీయ పరిస్థితిని సమీక్షించింది. తదనంతర కేంద్రం, రాష్ట్రంలోని నాన్‌గెజిటెడ్ ఉద్యోగులకు పంజాబ్ వేతన స్కేళ్ళను మంజూరు చేయాలని డిమాండ్ చేసింది.

బీహార్ చెరుకు ఫ్యాక్టరీల బకాయిలు రు. 6 కోట్లు

పాట్నా, మే 3

చెరకు ఉత్పత్తిదార్లకు రావలసిన రు. 6 కోట్ల బకాయిలలో, రు. 1 కోటి చెల్లించడానికి బీహారు చెరకు ఫ్యాక్టరీల యజమానులు నేడిక్కడ అంగీకరించారు.

ముఖ్యమంత్రి శ్రీ దరోగ ప్రసాద్‌రాయ్ ఏర్పాటుచేసిన చెరకు ఫ్యాక్టరీల-యజమానుల సమావేశంలో పై వాగ్దానం చేశారు.

బకాయిలను మూడునెలలలోపల చెల్లించవలసిందిగా ముఖ్యమంత్రి కోరగా, వారం రోజుల వ్యవధి కావాలని యజమానులు కోరారు.

చెరకు ఫ్యాక్టరీల యజమానులు బకాయిలను చెల్లించని పక్షంలో రేపటి నుంచి నిరాహార దీక్షకు పూనుకుంటానని సి. యస్. పి. శాసనసభాపార్టీ నాయకులు శ్రీ సుభాష్ నారాయణసింగ్ ప్రకటించారు. బీహార్ చెరకు ఉత్పత్తిదార్ల అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ నారాయణసింగ్ ఈ సమావేశానికి హాజరయ్యారు.

చెరకు ఉత్పత్తి దార్లకు బకాయిలను చెల్లించనందుకు ముఖ్యమంత్రి శ్రీ దరోగ ప్రసాద్‌రాయ్ తన విచారాన్ని ఈ సమావేశంలో వ్యక్తంచేశారు. బకాయిలను చెల్లించని పక్షంలో ప్రత్యామ్నాయం అత్యంత క్లిష్టతరంగా ఉంటుందని ఆయన అన్నారు.

20 లక్షల మందికిపైగా చెరకు ఉత్పత్తిదారులున్నారు. వీరి పరిస్థితి సంతృప్తికరంగా లేదు. గత చెరకు సీజనులో 28 చెరకు ఫ్యాక్టరీలకు 351 55 లక్షలక్వింటాళ్ళ చెరకును ఉత్పత్తి దార్లు సరఫరా చేశారు. వారికి బకాయిలను చెల్లించకపోతే ఆందోళన చెలరేగుతుంది అని ఆయన చెప్పారు.

ఉత్పత్తి దార్లకు బకాయిలు చెల్లించ బడేటట్లు చూడడానికి ప్రభుత్వం కృతనిశ్చయమైనదనీ, సహకారమంత్రి శ్రీజగన్‌హూపేనీ తెలిపారు. చెరకును సరఫరాచేసిన వారంరోజులకుడబ్బుచెల్లించేటట్లు చేయడానికి ఆర్డినెన్సు తీసుకురావాలని బీహార్ చెరకు ఉత్పత్తిదార్ల అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ సురాజ్ నారాయణ సింగ్ సూచించారు.

కొట్లాటలో ఇద్దరు వ్యక్తుల మరణం

కొచ్చిన్, మే 3

నిన్న రాత్రి కొచ్చిన్‌లోని ముట్టంచెరి ప్రాంతంలో ఇరు వర్గాల మధ్య జరిగిన ఘర్షణలలో ఇద్దరు వ్యక్తులు మరణించారని తెలుస్తోంది.

ఈ ఘర్షణకు కారణమింకా తెలియరాలేదు.

ఈ వార్త తెలియగానే సాయుధ పోలీసులతో పరిస్థితి ఇన్‌స్పెక్టరుపట్టణ ఇన్‌స్పెక్టరు హుటాహుటిగా ఆ ప్రాంతానికి వెళ్ళారు.

తాకొట్లాట సందర్భంగా నిషేధ పోలీసులు తమ ఆయుధాయుధాలను వినియోగించటం విస్మయం కలిగించింది.

మార్క్సిస్టులచే నక్సలైట్ల హత్య

—పశ్చిమ బెంగాల్‌లో

కలకత్తా, మే 3

పశ్చిమ బెంగాల్ 24 పరగణాలజిల్లా ఆగర్‌హారావద్ద నేడు నక్సలైట్లుగా చెప్పబడుతున్న యిద్దరు యువకులను మార్క్సిస్టుపార్టీ అనుయాయులు కత్తితో పొడిచి చంపారు.

ఒక మృత దేహానికి తుపాకి గాయాలున్నాయని, అదేహానుంచి తుపాకిగుండును తీయడం జరిగిందని, మరొక మృత దేహం ఒక కుంటలో పడివుందని అడిషనల్ పోలీసు సూపరింటెండెంటు శ్రీ కమలేష్ రాయ్ తెలిపారు

మృతి చెందిన వారిద్దరూ మార్క్సిస్టు పార్టీకుంది నక్సలైట్లపార్టీలోకిమారారు, ఇది మార్క్సిస్టుపార్టీ అనుయాయులోని ఒక వర్గానికి ఆగ్రహం కలిగించింది తిరిగి మార్క్సిస్టుపార్టీలోకి రావలసిందిగా వారికి యిచ్చిన అల్టిమేటం వైఫల్యంకావడం అనేది తరం ఈ ఘటన జరిగింది.

దాడిచేసినవారు,చేతులోపట్టి ఆ యిద్దరు యువకులపైన కత్తులతో దాడిచేశారు. ఈ దాడిలో ఒక తుపాకిని వినియోగించారు ఈ సందర్భంగా ఎవరినీ అరెస్టుచేయలేదు

మరొక ఘటన

జాదవపూర్ ప్రాంతంలో జరిగిన మరొక ఘటనలో గాయపడిన ఇద్దరు వ్యక్తులను ఆస్పత్రికి తరలించారని, 24 పరగణాల జిల్లా పోలీసు సూపరింటెండెంట్ తెలిపారు.

మార్క్సిస్టుపార్టీ జరిపిన తిరుగుబాటులో పాల్గొన్న కొందరు రెండు ఇళ్లపై దాడి చేసి ఇద్దరు వ్యక్తులను కత్తితో పొడిచారు.

ఈ ఘటనకు సంబంధించి ఎవ్వరినీ అరెస్టు చేయలేదు.

ఫొటో స్టూడియోపై నక్సలైట్లదాడి

అర్గేలాలో కమ్యూనిస్టుపార్టీ అనుయాయులకు చెందిన ఫొటో స్టూడియోపైన నక్సలైట్లు దాడిచేసి ఆస్తులను తగలబెట్టారు. ఈ సంఘటనలో ఇద్దరు నక్సలైట్లను పట్టుకొని దేహశుద్ధిచేశారని అధికార సమాచారం తెలిపింది.

ఫొటో స్టూడియోలో దెబ్బతిన్న యిద్దరు నక్సలైట్లు తమను 2 వ తేదీ ఇదయం అస్పత్రిలో మృతి చెందారు.

లుమ్‌డింగ్‌వద్ద పోలీసు దాడి

5 గురి అరెస్టు

షిల్లాంగ్, మే 3

నిన్న నాగాంగ్‌జిల్లా తూర్పు సరిహద్దు రైల్వే జమ్‌డింగ్ స్టేషన్ వద్ద ఒక రైల్వే పెట్రోలింగ్ జీపుపై పోలీసులు దాడిచేసి ఒక అతి ప్రమాదకరమైన బాంబును, వివిధ రకాలైన 16 గ్రనేడ్లను స్వాధీనం చేసుకున్నారు.

పెట్రోలింగ్ సిబ్బంది అనుమానాస్పదంగా ఎవరినీ అరెస్టుచేయలేదు. అరెస్టయిన ఇద్దరు వ్యక్తులూ జమ్‌డింగ్ రైల్వే జీపులో క్లర్కులుగా పనిచేస్తున్నారు.

నిన్న జమ్‌డింగ్‌లోనే మరో రైల్వే కాలనీపై పోలీసులు దాడిజరిపి మరో ముగ్గురు రైల్వే ఉద్యోగులను అరెస్టుచేశారు.

వీరంతా నక్సలైట్లని భావిస్తున్నామని అధికారులు చెప్పారు.

ఈ ముగ్గురి అరెస్టుతో అస్సాంలో గత 9 రోజులలో అరెస్టయిన నక్సలైట్ల సంఖ్య 71 కి పెరిగింది.

కానూసన్యాల్‌కై వేట

తూర్పుగా పశ్చిమ బెంగాల్ ప్రముఖ నక్సలైట్ నాయకుడు కానూసన్యాల్‌కై పోలీసులు వేట ప్రారంభించారు.

ఆయన నక్సలైట్ కార్యకలాపాలను నిర్వహించడానికి అస్సాం వచ్చారని పోలీసుల అనుమానం.

పోయిన శుక్రవారం సాయుధులైన అనుగుణ నక్సలైట్లు జమ్‌డింగ్ రైల్వే హైస్కూలు హెడ్మాస్టరు గదిపై దాడి చేశారని తెలుస్తుంది.

బెంగాల్ గవర్నర్ చర్యల పట్ల కాంగ్రెస్ నిరసన

కలకత్తా, మే 3

బెంగాల్ గవర్నర్ శ్రీ ధర్మవీర శాస్త్రి పరిపాలన నిర్వహణ విధానాన్ని బెంగాల్ కాంగ్రెస్ విమర్శించింది.

గవర్నర్ మంత్రిమండలి జేయాల్సిందిగా శ్రీ సిద్ధార్థ శంకర్ రాయ్‌ని కోరగల మని బెంగాల్ కాంగ్రెస్ అధ్యక్షుడు వర్గాలు తెలియచ్చాయి.

రాష్ట్రంలో నిరుద్యోగ నివారణకై కొత్త పరిశ్రమలు ఏర్పాటు చేయాలని, మూసివేయబడ్డ మిల్లులను, ఫ్యాక్టరీలను తిరిగి తెరవాలని రాష్ట్ర కాంగ్రెస్ జనరల్ కౌన్సిల్ ఒక తీర్మానంలో కోరింది.

నిన్న ఉమ్‌డింగ్‌లోనే మరో రైల్వే కాలనీపై పోలీసుల దాడిజరిపి మరో ముగ్గురు రైల్వే ఉద్యోగుల అరెస్టుచేశారు.

వీరంతా నక్సలైట్లని భావిస్తున్నామని అధికారులు చెప్పారు.

ఈ ముగ్గురి అరెస్టుతో అస్సాంలో గత 9 రోజులలో అరెస్టయిన నక్సలైట్ల సంఖ్య 71 కి పెరిగింది.

ఎక్స్‌పో ఉత్సవం

(1వ పేజీ తరువాయి)

వాలు'గా జరుపుకున్నాయి. వాటిలో కలిసే ఓట్లుగా భారత జాతీయ దినంకూడా జరుపుకుంటున్నారు.

ఈ సందర్భంగా ఎక్స్‌పోలో కళా మందిరం ప్లాజాలో భారత దేశానికి చెందిన కళాప్రదర్శనలు, నృత్యసంగీత కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

ఎక్స్‌పోలోని విదేశీ ప్రదర్శన శాలల్లో విశిష్టమైన వాటిలో ఒకటైన భారత్ ప్రదర్శనశాల ప్రత్యేక జన ప్రవాహంతో కిటకిటలాడుతున్నది నేలపు దినాలు, అతి ఎక్కువమంది చూడటానికి అవకాశమున్న రోజులలో రోజుకు సగటున 60 వేలమంది సందర్శకులు ఈ ప్రదర్శనశాలను దర్శిస్తున్నారు.

ఢిల్లీ నగరంలో ఒకరోజుకి 100 మంది చొప్పున వస్తున్నారు. ఎక్స్‌పోకు వచ్చే సందర్శకులలో 18 నుండి 20 శాతం భారత ప్రదర్శనశాలను దర్శిస్తున్నారు. ఎక్స్‌పోలో మొత్తం 110 ప్రదర్శనశాలలు ఉన్నాయి. సాధారణంగా ఒక్కో సందర్శకుడు రోజుకు 20 నుండి 30 వరకు ప్రదర్శన శాలలను దర్శించాలని అనుకుంటారు.

ఈ లెక్కను బట్టి చూస్తే భారత ప్రదర్శన శాలను దర్శించే వారిసంఖ్య సంతృప్తికరంగానే ఉన్నదని నిర్వహణాధికారులు అభిప్రాయ పడుతున్నారు.

భారత సంస్కృతి

భారత ప్రదర్శన శాలలో వివిధ రంగాలలో భారత్ సాధిస్తున్న ప్రగతితో బాటు భారత దేశ సాంస్కృతిక కళాసంపదను, శక్తిని కూడా ప్రతిఫలించే విధంగా అలంకరించారు.

ఈ ప్రదర్శనశాలలో ప్రహసంగా ఉండేటట్లుగా పెద్ద అక్షరాలతో సమాచారాలను నిర్మించారు.

భారత గ్రామీణ వ్యవస్థను ప్రతిబింబించే మట్టిగోడలు ప్రదర్శనశాల ముందుభాగాన అమర్చారు. మధ్యభాగంలో ఎర్రకోట నిర్మాణాలు ఏర్పరచారు.

ప్రదర్శనశాల ప్రధాన నిర్మాణాన్ని ఆకాశదీపాలతో, శంఖు ఆకారంలో నిర్మించారు.

ఈ మూడింటికలయిక భారతదేశం అనే భావన చూపేందుకు నిర్మించారు.

ప్రదర్శనశాల లోపలిభాగంలో గోడలు కూడా మూడు భాగాలు వేర్వేరుగా వివిధ రంగాలను పరిచయంచేస్తున్నవి అలంకరించారు. భారతసంస్కృతి, కళలు అదారాలు,ప్రదర్శనశాల పైఅంతస్తు. మధ్య అంతస్తులో అమర్చారు. క్రింది అంతస్తులో భారత్ ఆధునిక కళలు, పారిశ్రామిక అభివృద్ధి ప్రదర్శించారు.

జలపాతాలు

ప్రదర్శనశాల బయట ఏర్పరచిన జలపాతాలు వాటికవే సాటి. రోజులో అనేకజ్యామితులైన సందర్శకులు ఆ జలపాతాలవద్ద వివిధ రంగులలో తమ ఫొటోలు తీయించుకుంటున్నారు.

ప్రదర్శనశాల క్రింది అంతస్తులో ఏర్పరచిన భారత అభివృద్ధి కరణ, పారిశ్రామికీకరణ ప్రతియాపాలు సందర్శకులలో ఎంతో ఆసక్తిని కల్గిస్తున్నాయి. 13 వేల చదరపు అడుగుల విస్తీర్ణం ఉన్న ప్రదర్శనశాల క్రింది అంతస్తులో భారతదేశ ప్రగతి, ఆణుశక్తి రోదసీ పరిశోధనలు ఉక్కు ఉత్పత్తి, గనులు, ఖనిజాలు, రసాయనాలు, ఎరువులు, భారీయంత్రాలు, యంత్రపరికరాలు, భారీవిద్యుత్, పెట్రోలియం, ఆటోమొబైల్స్, రేలిరైల్వ ఇంజనీరింగ్ వస్తువులు, విద్యుదుత్పత్తి వస్తువులు వ్యవసాయ ఉత్పత్తులు తదితరాంశాలు గూర్చిన ప్రతిరూపాలు ప్రదర్శించారు.

సాంస్కృతిక చారిత్రక విశేషాలు

భారత్‌నుండి బౌద్ధమతం జపాన్‌కు వ్యాప్తి ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకుని బౌద్ధ కళారూపాల మ్యూజియం ఏర్పాటు చేయబడింది.

ఉదుటు జీవితానికి సంబంధించిన చిత్రాలు శిల్పాల ఫొటోలను పెద్దసైజులో అలంకరించారు.

11 వేల చదరపు అడుగుల విస్తీర్ణం ఉన్న రెండవ అంతస్తులో ఈ ప్రదర్శన ఏర్పాటు చేయబడింది.

ప్రదర్శనశాల అభివృద్ధికరంగా రోజు మారుతూన్నట్లు భారత నృత్యాలు ఏర్పాటు చేయబడుతున్నాయి.

భారతప్రదర్శనశాలలో 'తిల్లపురి' బాలా ప్రచారం పొందింది. దాని పేరు తెచ్చి పెట్టింది కూడా.

నోబెల్ బహుమతి ప్రదానం, బ్రిటేనియా ఉపప్రదాని, నేపాల్ రాజు,రాణి, పేర్సీ తాతమామలు, మారిషస్ ప్రధాని, హంబర్‌సోమయా రాజు మారుడు, జపాన్ హీరోయిన్ యాతమారుకు తదితర ప్రముఖులు భారత ప్రదర్శన శాలను దర్శించినవారిలో వున్నారు.

పర్వతారోహణలో జపాన్ విజయం

కాఠ్మండు, మే 3

పశ్చిమనేపాల్‌లోని 22,652 అడుగుల ఎత్తుగల టుకుచే పర్వత శిఖరాన్ని జపాన్ త్రివిధ పర్వతారోహణ బృందం అధిరోహించింది.

డా॥ మెహతాబ్‌తో సంజీవరెడ్డి చర్చలు

భువనేశ్వర్, మే 3

ఒరిస్సా జన కాంగ్రెసు నాయకులు డా. హరేకృష్ణ మెహతాబ్, సిండికేట్ కాంగ్రెసు నాయకులు శ్రీ యస్. సంజీవరెడ్డి నేటి మధ్యాహ్నం చర్చలు జరిపారు.

వీరిద్దరూ దాదాపు 30 నిముషాలపాటు చర్చలు జరిపారు.

ఒరిస్సా సిండికేటు కాంగ్రెసునాయకులు శ్రీ సదాశివత్రిపాఠీతో శ్రీ సంజీవరెడ్డి నేటి ఉదయం ఒక గంటపాటు రహస్య చర్చలు జరిపారు.

నేటి సాయంత్రం ఒరిస్సా సిండికేట్ కాంగ్రెస్ కార్యవర్గ సమావేశంలో ఆయన ప్రసంగించారు.

1972 ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని క్రమంగా పార్టీని నిర్మించవలసిందిగానూ, సత్కార్యాన్ని చేర్చించవలసిందిగానూ ఆయన కార్యకర్తలకు ఉద్బోధించారు.

ఈ సమావేశానికి హాజరైనవారిలో ఒరిస్సా సిండికేట్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ విజయకుమార్‌పాణి, కటక్ జిల్లా కమిటీ అధ్యక్షుడు శ్రీ దీనబంధు సాహూ, శ్రీయుతులు భవాని తరుణ పట్నాయక్, పినయకుమార్ మహంతిలు ఉన్నారు.

భారత్ మరొక వియత్నాంగా మారుతుందట

శ్రీ సంజీవరెడ్డి జోస్యం

భువనేశ్వర్, మే 3

నక్సలైట్ల కార్యకలాపాలను అదుపులోకి తీసుకురానిపక్షంలో భారత్ మరొక వియత్నాంగామారుతుందని సిండికేటు కాంగ్రెసు నాయకులు శ్రీ యస్. సంజీవరెడ్డి నేటి రాత్రి యిక్కడ ఉత్కళ సిండికేటు కాంగ్రెస్ కార్యవర్గ సమావేశంలో చెప్పినట్లు తెలుస్తున్నది.

నక్సలైట్ల దుర్మార్గాలను అదుపు చేయకపోతే వారికి చేరా ప్రజాస్వామ్యం అయినాను యిస్తుందని, విదేశీయయుద్ధాలతో భారతీయులనుదండుపు తారని ఆయన అన్నారు.

దీనితో, ఒరిస్సా ఆంధ్రప్రదేశ్‌లతో పాటు పశ్చిమ బెంగాల్, అస్సాంలోని కీలక ప్రాంతాలలో నక్సలైట్లు బలంపెరుగుతున్నదని అన్నారు.

కాంగ్రెసు ప్రభుత్వం బలహీనంగా ఉన్నకారణంగా, నక్సలైట్ ఉద్యమాన్ని అణచడానికి దృఢ తీసుకోనేశక్తి కేంద్రానికిలేదని ఆయన చెప్పారు.

తూర్పు మండలం డేవిస్‌కప్

ఆస్ట్రేలియాపై భారత్‌కు 2-1 అధిక్యత

బెంగుళూరు, మే 4

తూర్పు మండలం డేవిస్‌కప్ ఫైనల్‌లో భారత జట్టు ఆస్ట్రేలియాపై 2 0 అధిక్యతను సంపాదించింది.

నిన్న 2.2 పెట్టలో ఆగిపోయి రెండవ సింగిల్స్ పోటీ నేటి పునరుద్యమం ప్రారంభం కావడంతో మూడవ సెట్‌ను జైదీప్‌ముఖర్జీ గెలుచుకొని భారత్ అధిక్యతను 2.1 కి చేర్చారు.

తత్పూర్వ డబుల్స్ పోటీని ఆస్ట్రేలియా గెల్చుకున్నది. దీంతో భారత్‌కు 2.1 అధిక్యత లభించింది.

మొదటి సింగిల్స్‌ను ప్రేమ్‌నాథ్ లాల్‌ను గెలుచుకున్న విషయం వాతావరణం విదితమే.

జైదీప్ ముఖర్జీ 3 6 6 8, 6 4, 6.3, 6.2 గేముల్లో ధీర్ శ్రేణిని ఓడించారు.

అత్యంత పట్టుదలతో ఆడిన జైదీప్ తన ప్రత్యర్థియైన డిక్ సర్వీసునే భగ్నం చేశాడు.

కృష్ణన్ అభినందనలు

భారత డేవిస్ కప్ బృందం కెప్టెన్, రామనాథన్ కృష్ణన్, భారత క్రీడాకారుల విజయం పట్ల హర్షం ప్రకటించారు.

కృష్ణన్ నవ్వుతూ ఇలాఅన్నారు. "మన ఆటగాళ్ళు ప్రదర్శించిన ఆట అద్భుతంగా ఉన్నది. వారు గత మూడు రోజులుగా ఆడినట్టు క్రీడలో ఎన్నడూ ఆడటం నేను చూడలేదు. వారు చాలా గొప్పగా ఆడారు."

మైసూర్ ముఖ్యమంత్రి

డేవిస్‌కప్ తొలి సింగిల్స్‌లో ప్రేమ్‌నాథ్ లాల్ విజయం సాధించినందుకు అభినందిస్తూ మైసూర్‌ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్ర పాటిల్ నిన్న సందేశం పంపారు.

ఎగ్జిబిషన్ టెస్టు

భారత - ఆస్ట్రేలియా డేవిస్‌కప్ ఆట గాంధీజయంతి మే 6 వ తేదీన పూనాలో జరుగవలసి వున్న ఎగ్జిబిషన్ టెస్టును వాయిదా వేయబడింది. ఈ ఆట మే 10 న జరుగుతుంది

డబుల్స్ పోటీలో ఆస్ట్రేలియా విజయం

డబుల్స్ పోటీలో ఆస్ట్రేలియా 15.13, 6 4, 6 4 స్కోరుతో భారత్‌పై విజయం సాధించింది.

భారత్ తరపున ప్రేమ్‌నాథ్‌లాల్, జైదీప్ ముఖర్జీలు ఆడారు.

ఆస్ట్రేలియా తరపున జాన్ అలగ్జాండర్, అలాన్ స్టాన్‌లు ఆడారు.

మొదటిసెట్ ఆటలకు 80 నిమిషాలు పట్టింది. ఇరుపక్షాలమధ్య పోటీ తీవ్రంగా సాగింది. అయితే తరువాత భారత్ ఆటగాళ్లు ఆటపై పట్టు కోల్పోయారు. దానితోమిగతా రెండు సెట్లను ఆస్ట్రేలియా తేలికగా గెల్చుకున్నది

రివర్స్ సింగిల్స్ పోటీలు రేపు జరుగుతాయి.

కేరళ మంత్రివర్గం పట్ల సిండికేట్ వైఖరి

కాలికోడ్, మే 3

కేరళలో అధ్యక్షమీనన్ మంత్రివర్గానికి మద్దతును ఉపసంహరించుకునే విషయమై తమ పార్టీ ఏవిధమైన తొందరపాటు నిర్ణయం చేయబోదని సిండికేట్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ నాదిక్ అలీ నేడిక్కడ ప్రకటించారు.

"రాష్ట్ర ప్రయోజనం దృష్ట్యా, అధ్యక్ష మీనన్ మంత్రి వర్గాన్ని బలపరిచాలని మేము అనుకుంటే, మేము మంత్రి వర్గానికి మా మద్దతును కొనసాగిస్తాం. అదే విధంగా మా మద్దతును ఉపసంహరించుకోవాలనుకుంటే, మా మద్దతును ఉపసంహరించుకోవడానికి మేము వెనుకాడము, అయితే ఆ విషయమై మేము ఆకస్మికంగా ఎలాంటి నిర్ణయం చేయబోము అని శ్రీ నాదిక్ అలీ తమ వైఖరిని వివరించారు.

ఇక్కడ జరిగిన సిండికేట్ కాంగ్రెసు ప్రాంతీయ సమావేశాలను ప్రారంభోత్సవం చేస్తూ, కేరళలో తమ పార్టీ ఒక శక్తివంతమైన ప్రతిపక్షంగా వ్యవహరిస్తుందని ఆయన చెప్పారు.

వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తమ పార్టీ, దాని సాధారణ గల పార్టీలతో ఎన్నికల పొత్తు కుదుర్చుకొనే అవకాశముందని శ్రీ నాదిక్ సూచించారు.

గుజరాత్‌లో హితేంద్ర దేశాయ్ మంత్రి వర్గాన్నికూల్చాలోయటానికి అతిగొప్ప కాంగ్రెస్ ప్రయత్నిస్తున్నదని ఆయన ఆరోపించారు.

అందోళనాకారులచే బస్సుకు నిప్పు

కోతగూడెం, మే 4

ఇక్కడికి 8 కిలోమీటర్ల దూరాన లక్ష్మీదేవిపల్లె గ్రామం వద్ద ఎలూరు - భద్రాచలం బస్సుకు తెలంగాణా అందోళన కారులు నిప్పంటించారు.

పోలీసులు వారిని వెంటాడి, ఒకరిని మాత్రం అక్కడ పట్టుకున్నారు. తరువాత ఇద్దర్ని అరెస్టు చేశారు. బస్సుపూర్తిగా కాంతగా నష్టపోయింది.

నిన్న సాయంత్రం ఆందోళన చాడలు. పేరూరుపద్దపుపై బస్సుపై రాళ్ళు దేవ్వారు.

నర్మదా ట్రిబ్యూనల్ సభ్యునిగా శ్రీ ఇ. వెంకటేశం

హైదరాబాద్, మే 4

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ ఇ. వెంకటేశ్ నర్మదా నదీజలాల వివాద ట్రిబ్యూనల్ సభ్యులుగా నియమించబడ్డారు.

సుప్రీంకోర్టు న్యాయమూర్తి శ్రీ వి రామస్వామి ఇప్పటికే చైర్మన్

దేశంలో పెక్కుచోట్ల నీటి ఎద్దడి

న్యూఢిల్లీ, మే 3

వేసవి వచ్చింది. అప్పుడే దేశంలోని అనేక ప్రాంతాల్లో ఎటిఎద్దడి మొదలయ్యింది. పట్టణాలు, పల్లెటూళ్ళన్నీ ఈ దెబ్బకుతట్టుకోవల్సి వస్తోంది ఒక్కో ప్రాంతంలోనయితే తరువు పరిస్థితులు అప్పుడే పొడసూపుతున్నాయి.

పంజాబ్‌లో మంచినీటి ఎద్దడి లేదు, గుజరాత్‌లోని 5 జిల్లాల్లో, రాజస్థాన్‌లోని అనేక గ్రామాల్లో పట్టణాల్లో నీటి ఎద్దడి విన రీతిలనుంది. బెంగాల్లోని రెండు జిల్లాల్లో కరువు పరిస్థితులు తలెత్తుతున్నాయి.

తమిళనాడు, ఉత్తరప్రదేశ్‌లలో పోయిన సంవత్సరం ఎద్దడివలెకాక, గత వర్షాల కారణంగా ఈ వేసవి పెద్ద సంక్షోభమేమీ తీసుకురాదని అధికార్లు అంచనా. వివిధ రాష్ట్ర రాజధానుల్లో ఉన్న యు. యన్. ఐ. బ్యూరోల వార్తల ద్వారా ఈ సమాచారం తెలుస్తోంది.

ఆంధ్రప్రదేశ్ : బ్రహ్మాండమైన కృష్ణా గోదావరులు ప్రవహిస్తున్న రాష్ట్రంలోని 20 వేల గ్రామాలలో 13 వేల గ్రామాలకు మంచినీటి సౌకర్యం లేదు.

సంవత్సరం పొడుగునా కరువుపాలేకాలుగా 71 తాలూకాలు ప్రకటించబడ్డాయి. 45 పట్టణాలకు నీటి సరఫరా ఉంది. ఇంకా 18 పట్టణాలు 4 వ ప్రణాళికాకాలంలో నీటి ఎంపికం పథకం క్రిందికి వస్తాయి. లోపభూయిష్టమైన నీటి సంపకం విధానంవల్ల నదుల ఒడ్డునవున్న విజయవాడ, రాజమండ్రి లాంటి ఎద్దడిల్లో కూడా పంపుల ముందు జనం కొళ్లేటి వాంతులాంటి క్యూల్లో నిలచోవాల్సివస్తుంది. నికింద్రాబాద్ కూడా తీవ్రమే. బొంగతనాలవల్ల నీటి ఎద్దడి ఎదుర్కొంటూంది హైదరాబాద్‌లో కొన్ని ప్రాంతాల్లో 24 గంటలూ సప్లయి ఉండగా కొన్ని ప్రాంతాల్లో నిర్ణీత సరఫరా మాత్రమే ఉంది. అనంతపూర్, కర్నూల్. మొదలైన కరువుజిల్లాల్లో యూనిసెఫ్ యిచ్చిన డ్రిల్లింగ్ యంత్రాలతో డు. 31 లక్షల ఖర్చుతో 11,00 నూతుల త్రవ్వకం జరుగుతున్నది.

బీహార్ : రాష్ట్రంలోని అన్నిజిల్లాకేంద్రాలకు నీటి సరఫరాఉంది. ఖాజరాబాగ్ ఇతర ప్రాంతాల్లో 41 పట్ డివిజన్లకు 20 కి మాత్రమే పంపునీరు వెళ్తుంది. ఇదిగాక 224 వేల జనాభా ఉన్న 10 ఇతర పట్టణాలకు నీటి సరఫరా ఉంది. పట్టణప్రాంతాల్లోని ఈ మొత్తం సరఫరా 3.01 మిలియన్ల జనాభాలో 2 3 మిలియన్లకు మాత్రమే అందుతుంది. కేవలం 183 గ్రామాలకు, 485 కాలనీలకు మాత్రమే నీటిసరఫరాఉంది. ఇది 3 లక్షల జనాభాకు అందుతుంది

గుజరాత్ : 5 జిల్లాల్లో నీటి ఎద్దడివుంది. అక్కడనే చాలామంది కి డిఓ జిల్లాలకు వలస పోతున్నారు. ప్రభుత్వం, జిల్లా పరిషత్తులు నూతుల త్రవ్వకం మొదలుపెట్టాయి.

హర్యానా : సాధారణంగా కరువు జిల్లాలైన హిసార్ మొహెందర్‌గఢ్‌లలో నీటి కోసం వాటర్ వర్క్స్ నిర్మాణం మొదలు పెట్టారు. లక్ష, రెండు లక్షల గ్యాలన్లు పట్టే 25 వాటర్ వర్క్స్ నిర్మాణం వల్ల పరిస్థితి మెరుగైంది.

మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని 219 పట్టణాలలో 88 పట్టణాలకే సరైన నీటి సరఫరా కేంద్రాలున్నాయి. కొత్త బడ్జెట్‌లో డు. 3 5 కోట్లు నీటిసరఫరాకు కేటాయించారు. 29 కొత్త సరఫరా కేంద్రాల నిర్మాణానికి పని మొదలయ్యింది. ఇందోర్‌లో గొట్టపు బావులకై ప్రయత్నాలు చేస్తున్నారు.

మహారాష్ట్ర, పట్టణ, గ్రామీణప్రాంతాల్లో నీటి ఎద్దడి తీవ్రంగా వుంది. 35 వేల గ్రామాలకు 9 500 గ్రామాల్లో భూమిపైన నీరు దొరికేఅవకాశంలేదు. 8000 గ్రామాల్లో నూతుల త్రవ్వకానికి ప్రభుత్వం పథకం వేసింది. ఇది 1970-71 పూర్తవుతుంది.

మళ్ళీ వర్షాలు పడేవరకు నీటిని వచ్చే రెండు నెలలకు నిల్వచేసి సరఫరా చేయడానికి బొంబాయి కార్పొరేషన్ నిర్ణయించింది

210 మునిసిపాలిటీలలో 61 మునిసిపాలిటీలు మాత్రమే నీటి సరఫరా పథకాలను పూర్తి చేయలేదు, ఇవి 4 వ ప్రణాళికాంతానికి పూర్తి చేస్తారట!

మైసూరు : 26,400 గ్రామాలకు, 3500 గ్రామాలకు నీటి సరఫరా లేదు 215 పట్టణాలలో 70 పట్టణాలకు నీటి సరఫరా లేదు. 80 అడుగుల లోతున కూడా నీరువుండని గ్రామాలక్కడ వున్నాయి డు. 45 కోట్లలో త్రవ్వడం నీటి సరఫరా పథకం తలపెట్టింది.

ఒరిస్సా : 3500 జనావున్న 60 గ్రామాలలో మాత్రమే పంపు నీటి సౌకర్యంవుంది. ప్రజలవద్దనుండి బదేసి రూపాయలు చొప్పున వసూలుచేసి నీటి సరఫరా చేద్దామనిప్రభుత్వ మాలోచిస్తున్నదట!

పంజాబ్ : ఇక్కడ పరిస్థితిదారుణంగా ఉంది. సరహింద్, బికానా మొదలైన కాల్వలకు సట్లెజ్, బియాస్, రావినుండి నీరు వస్తుంది ఇవి పంజాబ్ అంతటికి సరఫరా జేయగలవు.

రాజస్థాన్: తియ్యటి బ్రాగేసిన ఇక్కడ దొరకడం బహు అరుదు. డు. 1,5 కోట్ల ఖర్చుతో కూడిన పథకాలను రాష్ట్రప్రభుత్వం చేపట్టింది. 000 నీటి ఎద్దడి గ్రామాలకు ఒంటెలు, ట్రక్కుల ద్వారా నీటి సరఫరా జరుగుతుంది

తమిళనాడు : ఈ సంవత్సరం పరిస్థితి పోయిన వర్షాల కారణంగా బాగానే ఉంది. 84 మునిసిపాలిటీలకు 73,18 పట్టణాలకు 13,126 పంచాయతీలకు నీటి సరఫరా పథకాలను అమలులోకి తేవడ్డాయి.

ఉత్తరప్రదేశ్ : ఇక్కడ కూడా మద్రాసు పరిస్థితిలే : 248 పట్టణాలకు 144 సరఫరా పథకాల నమూనాపరిచాయి జాతీయ నీటి సరఫరాకు ప్రభుత్వం డు. 3 కోట్లు వెచ్చిస్తోంది.

పశ్చిమబెంగాల్ : నీటిఎద్దడి ఇక్కడ వినరీతంగావుంది. దీనివల్ల పంటలు తడితలకు బాల నష్టం. పురూలియాలో ముగ్గురు ఆకలిచావులు గురయ్యారని వార్త.

రామనాథపురం, మే 3

నక్సలైట్లనుఅణచడానికి కేంద్రప్రభుత్వం తీసుకొన్న ప్రస్తుత చర్యలు తగినంతగా లేవని పుదుచ్చేరి ముఖ్యమంత్రి శ్రీ పరూక్ మరికార్ నేడిక్కడ అన్నారు.

నక్సలైట్లను అణచడానికి తీవ్రమైన చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు.

ఎంతటి స్థిరత్వం?



గుజరాత్ మంత్రివర్గం సుస్థిరంగా ఉందని మురార్జీ ప్రకటన—వార్త

—By Agreement with Sankar's weekly

గుజరాత్ సిండికేట్‌లో సంక్షోభం

మురార్జీ శిఖండి పాత్ర విఫలం

(ఐ ఏ ఏ విలేకరి)

రాజకోట, మే 4

గుజరాత్‌లో చరిత్ర పునరావృతమై,ఏడేళ్ళ క్రితం డాక్టర్ జీవరాజ్ మెహతా మంత్రివర్గంకూలిపోయినట్లే తిరిగి ఇపుడు సిండికేట్ ప్రభుత్వం కూలిపోయే సూచనలు కనిపిస్తున్నాయి

సిండికేటు పక్షం లోలోపల ఉడుకుతున్న అంతఃపుష్పుణలవల్ల ఈ పరిస్థితులు ఏర్పడవచ్చని అనుమానం కలుగుతోంది.

రాష్ట్రంలో ప్రస్తుత రాజకీయ సంక్షోభ పరిష్కారానికి మధ్యంతర ఎన్నికలు జరిపించాలని మురార్జీదేశాయ్ అనటంతో అధికారంలోవున్న హితేంద్రదేశాయ్‌వర్గానికిగుండెలో బాంబు పడ్డట్లయింది

సిండికేటు జాతీయ కాంగ్రెస్ పార్టీ మొత్తం ముఖ్యమంత్రి వెనకచేరారు.

ఇటీవల ఇక్కడ జరిగిన సిండికేటు జాతీయ పార్టీ సమావేశంలో శ్రీ జాకూరి భాయ్ దేశాయ్ వంటివారు ఈ మధ్యంతర ఎన్నికల ప్రతిపాదనను మొదట వాదించారు. కొంతమంది ఆయనను బలపర్చారు. అయితే జాతీయ సభ్యుడు శ్రీ పురుషోత్తం దాస్ పాటిల్ వంటి దిట్టమైన చేతులు మాత్రం ఆ సమావేశంలో ఆ ప్రతిపాదనను వ్యతిరేకించారు. ఇతర విషయాలు చర్చించకుండా నిర్ణయం పార్టీ నాయకులకే వదలివేశారు. ఈ విషయం అక్కడితో ఆగిపోలేదు

ఆ తరువాత ఏ. ఏ. ఏ. అధ్యక్షులు శ్రీ వజుభాయ్‌షా వంటివారు ఈ మధ్యంతర ఎన్నికల ప్రతిపాదనను బలపర్చటం చివరకు ఈ విషయాన్ని మురార్జీ దేశాయ్ బహిరంగంగా బలపర్చటం కూడా జరిగింది. శ్రీ మురార్జీ అహమ్మదాబాద్‌లో అడుగు పెడుతూనే తాను గుజరాత్‌లోనేగాక కేంద్రంలో కూడా మధ్యంతర ఎన్నికలు జరపాలని ప్రతిపాదనకు సుముఖతనని ప్రకటించుకున్నారు.

త్రిపక్ష కూటమి

జనసంఘ్, స్వతంత్ర పార్టీలతో రిట్లీలో చర్చించాక సిండికేటు నాయకులు ఈ మధ్యంతర ఎన్నికల ఎత్తుగడను రూపొందించారు.

బ్రహ్మాండమైన త్రిపక్ష సంకీర్ణ ప్రభుత్వ ఏర్పాటుకు వారి ప్రయత్నంలో ఇవి భాగాలు.

అయితే నాయకత్వంలో మాత్రం ప్రస్తుతం మార్పు అవసరముందనని శ్రీ మొరార్జీ హితేంద్ర దేశాయ్‌ను బలవంతపుస్తున్నట్లు చెబుతున్నారు.

అధికారవర్గాల ప్రకారం మురార్జీ ప్రతిపాదనను యిక్కడి రాష్ట్ర నాయకులు తీవ్రంగా వ్యతిరేకించినట్లు తెలుస్తున్నది. గుజరాత్ ఏ ఏ ఏ నాయకులు ఒకప్రక్క, మంత్రివర్గం మరోప్రక్క యీ ప్రతిపాదన పట్ల అభిప్రాయ భేదాలు ప్రకటించినట్లు తెలియవస్తున్నది.

అందుకు ప్రత్యామ్నాయంగా పార్టీని పరిపాలించిన జాతీయనాయకుని తిరిగి నవ్వర్చి తమ పార్టీలోకి తీసుకురావాలని మంత్రివర్గ అనుయాయులైన వారు వాదించినట్లు తెలుస్తున్నది, పార్టీలోకి వారినితిరిగి తీసుకుపోవడానికి ముఖ్యమంత్రికి పూర్తి అధికారాలు ఇవ్వాలని వారు వాదిస్తున్నారు.

అయినా మురార్జీ దేశాయ్ ఎటుదల చాలా మందికి కష్టం కలిగించింది. అందులో ఎ ఐ సి. సి. సభ్యుడు సీనియర్ కాసన సభ్యుడు శ్రీ త్రిభువన్ పాటిల్ వంటి వాళ్లు తాము మధ్యంతర ఎన్నికల ప్రతిపాదనను పూర్తిగా వ్యతిరేకిస్తామని ప్రకటించారు. కోటి పార్టీ జాతీయసభ్యులలో 90 శాతంమంది ఇదే అభిప్రాయంగల్గి ఉన్నారని శ్రీ పాటిల్ అంటున్నారు.

మురార్జీదేశాయ్ ప్రతిపాదనకు వ్యతిరేకంగా ఆ సభ్యుడు సంతకాలు ఉద్యమం కూడా ప్రారంభించారు, దానితో కాంగ్రెసు స్వతంత్ర మెజారిటీ ప్రభుత్వం ఏర్పాటు చేద్దామన్న ఉద్దేశాన్ని శ్రీ మురార్జీ మింగుకొని ఉపకోవర్చి వచ్చింది స్వతంత్ర పార్టీతో చెయ్యిగలపడం పార్టీ ప్రయోజనాలకే నష్టం అని రాష్ట్ర సిండికేటు నాయకులభిప్రాయాన్నిబట్టిచదివల్సొచ్చింది.

సిండికేటు కేంద్ర నాయకత్వ విధానానికి అనుగుణంగా గుజరాత్‌రాష్ట్ర నాయకత్వాన్ని శ్రీ మురార్జీ ఒప్పించలేక పోయినందువల్ల కేంద్ర నాయకత్వంలో శ్రీమురార్జీ స్థానానికే మోసంరావచ్చనిఇక్కడి పరిశీలకులు భావిస్తున్నారు. స్వతంత్రపార్టీ అధ్యక్షులు శ్రీ మసానితో సంబంధాలుకూడా దెబ్బ తగులుతుందేకపోలేదు.

ఈ సమయంలో సంక్షోభపరిష్కారానికి మంత్రివర్గ విస్తరణ గావించాలన్న ప్రతిపాదన కూడా వదులుకున్నారు. ఇలాంటి సందర్భంలో మంత్రివర్గ విస్తరణ పార్టీలో మరికొంతమందికి అసంతృప్తి కల్గించవచ్చనే భయంతో ఆ ప్రతిపాదన వదులుకున్నారు.

మంగళగిరి బి. డి. ఓ. వద్దకు రాయబారం

మంగళగిరి, మే 4

మంగళగిరి పంచాయతీ సమితి ప్రాథమిక కోఆపరేటివ్ యూనియన్ (రిజిస్టర్డు) తరపున శ్రీయుతులు పి. నాగేశ్వరరావు (ప్రధాన కార్యదర్శి), కె. కృపాదాసు, (అధ్యక్షులు), కె. నాగేంద్రరెడ్డి (ఉపాధ్యక్షులు). పి. కోటేశ్వరరావు గారలు ఈనెల 2 వ తేదీన ఉపాధ్యాయుల సమస్యలను గూర్చి చర్చించడానికి మంగళగిరి బి.డి.ఓ వద్దకు రాయబారం వెళ్ళారు.

తుఫాన్ సహాయ కార్యక్రమాలు ఉపాధ్యాయులుకూడా చర్చించాలి. కేరళార్థికి వెంటనే చెల్లించాలని, కంపెల్సరీ ఉపాధ్యాయులకు వెంటనే వేతనాలు చెల్లించాలని, జాతీయ ఉపాధ్యాయులను వేసవి శెలవులలోకూడా గుర్తించాలని, హయ్యర్ గ్రేడ్ ఉపాధ్యాయులకు ప్రొబేషన్ ప్రకటించాలని ఈ ప్రతిపాదిదవర్గం బి. డి. ఓ. ను అభ్యర్థించింది

పై సమస్యలపూర్తి ఈ.వో.తో చర్చించి తగిన చర్యలు గైకొంటామని బి. డి. ఓ. హామీ యిచ్చారు.

ఆర్. సి. నెం 2044 బి1-1/70 తేది 28.4.1970 రైతుకు ఉత్తరపు మేరకు, వేసవి శెలవులలో సమితిలోని పాఠశాలలు మూసివేయుటకు బి. డి. ఓ వెంటనే ఉత్తరువు ఇచ్చారు.

ప్రాథమిక ఉపాధ్యాయుల సమావేశం

మంగళగిరిలో

మంగళగిరి, మే 4

ఏప్రిల్ 25వతేదీన సేకరుపెంటర్ క్లాసులో మంగళగిరి సమితి ప్రాథమిక కోఆపరేటివ్ ప్రాథమిక సభ్యుల సమావేశం జరిగింది.

సమావేశంలో శ్రీ నాగేశ్వరరావు, శ్రీ ఎ కృష్ణమూర్తి ఉపాధ్యాయులు చేసిన సమ్మె విషయమై ప్రసంగించారు.

తదనంతరం సెంట్రల్ కౌన్సిల్ ఎన్నికలు జరిగాయి.

మధ్యప్రదేశ్ ఐ. ఎన్. టి. యు. సి. కన్వీనర్‌గా చాగలే

ఉజ్జయిని, మే 3

మధ్య ప్రదేశ్ ఐ యన్.టి.యు.సి. ఐ విడగొట్టుకునివచ్చిన కొత్తయూనిట్ కన్వీనర్‌గా శ్రీ కమల్‌చాగలే ఉంటారు. ఈవిషయాన్ని మొన్నటివరకు రాష్ట్రకార్యదర్శి ఉపాధ్యక్షుడుగా ఉన్న శ్రీ హీరాలాల్‌శర్మ ప్రకటించారు.

రాష్ట్రసంస్థకు అనుబంధించబడ్డ 100 యూనియన్లలోని లక్ష ఎనభైవేల సభ్యుల్లో 75 వేల మంది సభ్యులు తమతోనేఉంటారని శ్రీ శర్మ పత్రికల వారికి చెప్పారు.

నేడిక్కడ ఉజ్జయిని, నాగ్దాలో పూర్తి అయిన మధ్యప్రదేశ్ ఐ యన్.టి యు. సి 9 వ సమావేశం నుండి వాకౌట్ చేసిన 9 మందిలో శ్రీ శర్మ కూడా ఉన్నారు

సమావేశానికి 28 మంది కార్యవర్గ సభ్యులకు 21 మంది హాజరయ్యారు.

కొత్త సంస్థకు అనుబంధించి ఉన్న యూనియన్ ప్రతినిధుల మహాసభ జూన్ 13 14 తేదీల్లో భోపాల్లో జరుగుతుందని శ్రీ శర్మ చెప్పారు.

ప్రస్తుత రాష్ట్ర ఐ యన్. టి. యు. సి. అధ్యక్షుడు శ్రీ ఎ. వి రెడ్డి నిరసయిత రాజకీయాల కారణంగా ఈ పర్యం తీసుకోవలసి వచ్చిందని అనిన అన్నారు.

నాగ్పూర్ సమావేశంలో ప్రధాన ప్రతిపక్షపు పార్టీలే ప్రయత్నాల వలన బాలాఘాట్ పరిస్థితులు కోరుతున్నాయి

ఈ సమావేశానికి హాజరవకుండా అనేక మంది సభ్యులు పట్టనిపట్టనట్టుగా తొలగిపోవడానికి అయిన ఆరోపించారు.

తమ కాలు బ. యన్. టి యు సి జాతీయ నాయకత్వంపై పూర్తి విశ్వాసం వుందని శ్రీ శర్మ పెల్లడించారు.

"చైనా అధ్యక్షుడు మావో మనకూ అధ్యక్షుడు"

నక్సలైట్ల కరపత్రంలో వెల్లడి

కలకత్తా మే 3

'చైనా పార్టీ నాయకత్వం క్రింద ఎంపిక విప్లవ ప్రజల కుటుంబంలో కలవడానికి చైనా కమ్యూనిస్టుపార్టీ కార్యక్రమంతో తమ పార్టీ కట్టుబడి ఉంటుందని నక్సలైట్లపార్టీ మావో మార్క్సిస్టు - లెనినిస్టుపార్టీ నేడొక సిద్ధాంత పత్రంలో తెలిపింది

పార్టీ సిద్ధాంతవేత్త శ్రీ చారుమజుందార్ రూపొందించిన ఈ పత్రంలో "చైనా అధ్యక్షులే మన అధ్యక్షులు, చైనా మార్గమే మన మార్గం" అని నక్సలైట్లపార్టీ కేంద్ర తర్గనైజింగ్ కమిటీ పేర్కొన్నది.

ఎప్పుడో జరగవలసిన భారత విప్లవం ఇప్పుడు ప్రారంభమైంది. నక్సలైట్లపార్టీ నాయకత్వాన అయుధాలు చేబూని విప్లవం బ్రహ్మాండంగా పురోగమించుతున్నది గ్రామీణ ప్రాంతాలలో ఫ్యూడల్ దోపిడీ దమనకాండ విధానాన్ని భారత విప్లవకారులు బద్దలు చేస్తున్నారు. సాయుధ వాదులు, అభివృద్ధి నిరోధకుల పాలన బెదరిపోవడం ప్రారంభమైనదని ఆ పత్రంలో తెలిపారు.

కమ్యూనిస్టుపార్టీ, మార్క్సిస్టుపార్టీల నాయకత్వం రివిజనిస్టు నాయకత్వమని, రెండు పార్టీలు కార్మిక వర్గానికి బద్ధ శత్రువులని ఆ పత్రంలో నిందించారు.

తీవ్రవాద ఛాంపియన్ నాయకులు శ్రీయుతులు నాగిరెడ్డి, అజిత్ సేన్‌లు సయా రివిజనిస్టు ద్రోహులని నక్సలైట్ల పార్టీ వర్ణించింది

చైనా మార్గం భారత దేశానికి వర్తించదని మాట్లాడటమంటే, వర్గ సంకరమార్గాన్ని అనుసరించడం, పార్లమెంటరీ విధానానికి అమ్ముడు పోవడమేనని, భారతీయత శోషరిస్తి సంతా వట్టి మోసమని తెలిపింది. పార్లమెంటరీ విధానం, ఆర్థికవాదాలు రివిజనిజం రూపాలయిన అవ్రతం ఆరోపించింది.

చైనాకు వ్యతిరేకంగా సామ్రాజ్యవాదం, అభివృద్ధి నిరోధకుల యుద్ధ సభకాన్ని మట్టుపెట్టాల్సిందిగా ప్రజానీకానికి పిలుపిచ్చింది.

గెరిల్లా పోరాటాలద్వారా రాజకీయ, ఆర్థిక, సైనిక పాలనను కూల్చడానికి వర్గశత్రువులను తుదముట్టించడానికి విస్తృత గ్రామీణ ప్రాంతాలలో సృష్టి అవుతున్న అసంఖ్యాకమైన గెరిల్లా దళాలను ఐక్యపరచి, చైనా పద్ధతిలో ప్రజా విముక్తి సైన్యం ఏర్పాటుకు ఆ పత్రం తలపెట్టింది.

గ్రామీణ ప్రాంతాలలో అక్కడక్కడా కొన్ని చోట్ల సాయుధ గెరిల్లా దళాల ద్వారా రైతాంగ విప్లవ అధికారాన్ని స్థాపించడం, విముక్తి మండలాలను సృష్టించడం కర్తవ్యమై యున్నది అని తెలిపింది.

చైనా కమ్యూనిస్టుపార్టీలో అధ్యక్షులు మావో ప్రవేశపెట్టిన పని విధానాల అవరణ ప్రజలతో సమ్మిళిత సంబంధాలను రూపొందించుకొనడం, ఆత్మవిమర్శను అవరించడంతో కూడిన సమగ్ర సిద్ధాంతానికి సంబంధించిన పని విధానాన్ని అమలు పరచడానికి నక్సలైట్ల పార్టీ ప్రతిజ్ఞబూనింది

నక్సల్‌బరీ ఉద్యమం భారతీయ విప్లవ చరిత్రలో ఒక మలుపు. భారతదేశంలో రివిజనిజం విద్యార్థులకు ప్రారంభం నక్సల్‌బరీ రాజకీయాలు, సాయుధ బలంద్వారా రాజకీయాధికారాన్ని హస్తగతం చేసుకొనే రాజకీయాలు అని ఆ సిద్ధాంతపత్రం వాదనం.

వెంగళరావుచే ప్రొద్దువాక గ్రామ సందర్శన

విజయవాడ, మే 4

గతనెల 26 తేదీ ప్రొద్దువాక గ్రామంలో శ్రీ అన్నయ్యశాస్త్రి హత్యజేసి, ఆయన ఇంటిని దోపిడీజేసిన ఘటనను పరిశీలించుటకు, రాష్ట్ర హోం శాఖ మంత్రి శ్రీ వెంగళరావు విన్న సాయంత్రం ప్రొద్దువాక వెళ్ళి విజయవాడ చేరుకొన్నారు.

ప్రొద్దువాక గ్రామంలో జరిగిన దారుణ హత్య, దోపిడీకి కారకులైనవారిని త్వరలో పట్టుకొనగలరని, గ్రామస్తులు ముందుకువచ్చి పోలీసులతో సహకరించాలని, రక్షణ చర్యలను ప్రజలు ఏర్పరచుకొనాలని చెప్పారు.

ప్రజల్లో ఏర్పడిన భయాందోళనలు తొలగించుటకై తాము స్వయంగా ప్రొద్దువాక వెళ్ళడం జరిగిందని, పత్రికలవారితో మంత్రి అన్నారు.

ఈ దాడులకు నక్సలైట్లు కారణమని, ప్రజల రక్షణకు అవసరమైన అన్ని చర్యలు పోలీసు ప్రభుత్వం చేస్తున్నదని. హైదరాబాద్ నుండి అదనపు పోలీసు బలగం తరలించే కార్యక్రమం తీసుకొన్నట్లుగా తెలిపారు.

ప్రొద్దువాక దాడికి సంబంధించిన ముఖ్యమైన ఆధారాలు కొన్ని లభించినవని పోలీసు ఉన్నతాధికారి ఒకరు తెలియజేశారు.

మద్రాసు, మే 4

తమిళనాడులోని వార్తా పత్రికలకు 10 శాతం విద్యుత్ సరఫరా నేటి నుండి కోత పెట్టినట్లు ప్రభుత్వం ప్రకటించింది. నైవేలి విద్యుత్ కార్మికుల సమ్మెమూలంగా 40 శాతం విద్యుత్ సరఫరాకోత మూలంగా యిదివరకన్న సర్దింది, మద్రాసు నగరానికి అవసరమైన విద్యుత్‌లో మూడవవంతు నైవేలి కేంద్రం నుండే సరఫరా అవుతున్నది

EDUCATIONAL

Account test-Andhra P rades for special & Departmental tests - summaries & previous years' questions/Answers available. Prospectus free - Apply to Account test institute Egmore, Madras-8.

క్రిక్కిరిసిన ప్రేక్షకులతో నడుస్తూంది!

పత్రికలు, ప్రజలచే ప్రశంసించబడిన ప్రదర్శనలు

గ్రేట్ ఓరియంటల్ సర్కస్

విజయవాడ — జింఖానా గ్రౌండ్స్‌లో

ప్రతి రోజూ 2 ఆటలు

సా॥ 6-30 రా॥ 9-45

★

ఆదివారం మ్యాటినీ మ॥ 3 గం॥

★

ప్రొఫెసర్ కేశవరావు జంతువులతో చేయించు పనులు, శ్రీ మనోహర్‌బాక్ కుందరుల ప్రదర్శనములు, మాస్టర్ గులాం మహమ్మద్ బ్యాలెన్సు ఫీట్సు తప్పక చూడవలసినవి.

ప్రతి రోజూ ఉ॥ 9 గంటలనుండి మ॥ 12 గంటలవరకు ప్రైవేట్ క్లాస్, 1వ తరగతికి అడ్వాన్సుబుకింగ్ కలదు.

SUVARNA

కేంద్రవాణిజ్యబోర్డు పునర్నిర్మాణం

న్యూఢిల్లీ, మే 3

కేంద్ర వాణిజ్య బోర్డు పునర్వ్యవస్థీకరించబడింది. 37 మంది సభ్యులతో ఏర్పాటైన ఈ వాణిజ్య బోర్డుకు విదేశీ వాణిజ్యశాఖమంత్రి అధ్యక్షులుగా, విదేశ వాణిజ్యశాఖ డిప్యూటీమంత్రి ఉపాధ్యక్షులుగానూ వ్యవహరిస్తారు.

ఎగుమతి, దిగుమతి రంగాలపై పర్యవేక్షణ జరిపే నిమిత్తం ఈ బోర్డును ఇరువురు పార్యదర్శులను కూడా నియమించారు.

శ్రీ వాసుదేవన్ నాయర్, (ప్రభుత్వేతర సభ్యులు) శ్రీ బైజాన్ (ప్లాంటేషన్ సభ్యులు) ఇండియన్ చేంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ ఫెడరేషన్ ప్రతినిధి భారత్ ఎగుమతి సంస్థల ప్రతినిధి భారత్ ట్యాంకులు అసోసియేషన్ ప్రతినిధులు కూడా కేంద్ర వాణిజ్య బోర్డులో సభ్యులుగా వ్యవహరిస్తారు.

ప్రభుత్వ వాణిజ్యకార్పొరేషన్ చైర్మన్, ఖనిజ, లోహం వాణిజ్య కార్పొరేషన్ చైర్మన్, జాతీయ పారిశ్రామిక కార్పొరేషన్ చైర్మన్లకుకూడా వాణిజ్య బోర్డులో సభ్యత్వం వుంటుంది,

శ్రీయుతులు కె. కె బిర్లా, భరత్‌రామ్, ఆర్. ఎ. గోయెంకా, కె. కె జాజోడియా, యన్. యల్. కిర్లోస్కర్, కె. యన్. హోర్మి యూసఫ్‌మొహమ్మద్, యన్. మూర్గవోకలు కె యమ్. మమ్మెన్, టి. రామానుజం, రిపేష్, యన్. మహేశ్‌లాల్, సంతోష్‌సింగ్, వంతోద్‌కనోరియాలు కేంద్రవాణిజ్యబోర్డులో అనధికార సభ్యులుగా వ్యవహరిస్తారు.

రిజర్వ్‌బ్యాంకు ఆఫ్ ఇండియా ప్రతినిధి కూడా సభ్యులుగా వుంటారు.

వ్యవసాయం, పారిశ్రామికాభివృద్ధి, ఉక్కు, రేవు ఇంజనీరింగ్, ఆర్థిక వ్యవహారాలు, ప్రణాళికాసంఘం, విదేశ వాణిజ్యం, లాయాజ ప్రతినిధులు వాణిజ్య బోర్డులో అధికార సభ్యులుగా వ్యవహరిస్తారు.

ఆగ్నేయ రైల్వే ఆస్తులకు నష్టం

నక్సలైట్ల కార్యకలాపాలవల్ల

రాయపూర్, మే 3

ఆగ్నేయ రైల్వే ప్రాంతంలో నక్సలైట్ల కార్యకలాపాల ఉధృతి వలన రైల్వే ఆస్తులకు అనేక లక్షల రూపాయల మేరకు నష్టం వాటిల్లిందని. ఆగ్నేయ రైల్వేమెన్స్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ కళిభూషణ రావు నేడిక్కడ ఒక పత్రికా గోష్ఠిలో తెలిపారు.

నక్సలైట్లు ఒక కలకత్తాలోనేగాక అనేక కేంద్రాలలో కార్యకలాపాలను సాగిస్తున్నారని అన్నారు.

నక్సలైట్లను అరెస్టు చేయడానికిగాని లేదా వారి కార్యకలాపాలను అణచివేయడానికిగాని ప్రభుత్వం లేదా ఆగ్నేయరైల్వే అధికారులు చర్యలు తీసుకొనడం లేదని ఆయన చెప్పారు.



ఎక్కడ లైఫ్‌బాయ్ వున్నదో అక్కడ ఆరోగ్యం వున్నది

లైఫ్ బాయ్ సబ్బుతో స్నానం చేసే హాయి గొప్పదే! ఇంకేదీ లేదు. మిమ్ములను తాజాగా ఉల్లాసంగాను, ఆరోగ్యవంతంగాను వుంచేది ఇంకేదీ లేదు. అన్ని విధాలా లైఫ్ బాయ్ వంటి సబ్బు ఇంకేదీ లేదు.

లైఫ్‌బాయ్ మురికిలో గల సూక్ష్మ క్రిములను కడిగివేస్తుంది

LIFEBUOY SOAP

హిందుస్థాన్ లీవర్ వారి విశ్వ ఉత్పత్తి

తెలుగులో

వి. ఐ. లెనిన్ గ్రంథాలు

★

1. సోవియట్ సోషలిస్టు ప్రజాస్వామ్యం —వి. ఐ. లెనిన్ రు. 1-80
2. మార్క్స్ - ఏంగెల్స్ - మార్క్సిజం ,, రు. 2-70
3. మార్క్సిజంయొక్క చారిత్రకాభివృద్ధిలో కొన్ని విశిష్ట లక్షణాలు ,, రు. 0-15
4. రాజ్యాంగ యంత్రం - విప్లవం ,, రు. 0-35
5. సోషలిస్టు భావజాత్రుము, సంస్కృతి ,, రు. 0-25
6. విప్లవ పదజాలం ,, రు. 1-20
7. లెనిన్‌గురించి ఆత్మబంధువుల స్మృతులు ,, రు. 1-80
8. రాజ్యాంగ యంత్రం ,, రు. 0-10

★

పోస్టేజి అదనం - ప్రతులకు

విశాలాంధ్ర పబ్లిషింగ్‌హౌస్, (ఎలూరు రోడ్) విజయవాడ-2

విశాలాంధ్ర బుక్‌హౌస్, సుల్తాన్‌బజార్, హైదరాబాద్.

ADMARK

విశాలాంధ్ర విజ్ఞానసమితి తరపున పబ్లిషర్ అండ్ పబ్లిషర్ : జి. వెంకటేశ్వరరావు. ఎడిటర్ : [illegible]